

నోరు లేని మేకల్నే బలి ఇస్తారు.
సింహాల్ని బలివ్వరు, గుర్తించుకోండి.
- డా. బిఆర్ అంబేద్కర్


# జన స్వరం

REGD NO : APTEL 16144

పవర్ అక్షరమే ఆయుధం ✍

www.Janaswaram.com


**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్నీ కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.


మా మెయిల్ ఐడి : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900



సంపుటి : 1 సంచిక : 142 ఎడిటర్ : నరేష్ సాకే వార సంచిక : ( 16 - 04 - 2023 ) పేజీలు : 9


## జనసేన ప్రధాన కార్యదర్శిగా కొణిదెల నాగబాబు
## జాతీయ మీడియా అధికార ప్రతినిధిగా వేములపాటి అజయకుమార్





న్యూస్ ( జనస్వరం ) : కొణిదెల నాగబాబు గారిని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు ఆదేశాలు జారీ చేశారు. నాగబాబు గారు ప్రస్తుతం పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యునిగా పార్టీకి సేవలు అందిస్తున్నారు. ఆయన సేవలు మరింత విస్తృతంగా పార్టీకి ఉపయోగపడే విధంగా కీలక బాధ్యతలు అప్పగించనున్నారు. దీంతోపాటు విదేశాలలో ఉన్న పార్టీ ప్రతినిధులు, అభిమానులను నాగబాబు గారు సమన్వయపరుస్తారు. ఎన్.ఆర్.ఐ.ల సేవలు పార్టీకి సమర్ధవంతంగా ఉపయోగపడే విధంగా నాగబాబు గారు సేవలు అందిస్తారు.

అదే విధంగా నెల్లూరుకు చెందిన ఉన్నత విద్యావంతుడు, గత కొన్నేళ్లుగా జనసేన పార్టీకి పరోక్షంగా సేవలందిస్తున్న వేములపాటి అజయ కుమార్ గారికి పార్టీకి సంబంధించి కొన్ని ముఖ్య వ్యవహారాల బాధ్యతలను శ్రీ పవన్ కళ్యాణ్ గారు అప్పగించారు. జాతీయ మీడియాకు పార్టీ తరపున అధికార ప్రతినిధిగా సేవలు అందించడంతో పాటు రాజకీయ శిక్షణ తరగతులు, బూత్ స్థాయి పర్యవేక్షణ, పార్టీ అంతర్గత క్రమశిక్షణ (కాన్ఫ్లిక్ట్ మేనేజ్మెంట్) నిర్వహణ బాధ్యతలను అజయ కుమార్ గారు నిర్వహించనున్నారు. డిగ్రీ వరకు నెల్లూరులో చదివిన అజయ ఉస్మానియా విశ్వ విద్యాలయంలో పి.జి. పూర్తి చేశారు. విద్యార్థి నాయకునిగా ఓయూలో చురుకైన పాత్ర పోషించారు. రాజకీయ నేపథ్యం గల కుటుంబం నుంచి వచ్చిన అజయకు వివిధ రంగాలలో మంచి ప్రవేశం వుండడంతోపాటు మానవ వనరుల అభివృద్ధిలో అపార నైపుణ్యం కలిగి వున్నారు. వీరివురు పార్టీకి మేలైన సేవలు అందిస్తారన్న గట్టి నమ్మకాన్ని పవన్ కళ్యాణ్ గారు వ్యక్తం చేశారు. నాగబాబు, అజయ గార్లకు అభినందనలు తెలియచేశారు.

## ప్రభుత్వ అధికార దుర్వినియోగాన్ని న్యాయవాదులే అడ్డుకోవాలి




న్యూస్ ( జనస్వరం ) : ప్రభుత్వ అధికార దుర్వినియోగాన్ని న్యాయవాదులు అడ్డుకోవాలని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ గారు పిలుపునిచ్చారు. అక్రమ కేసుల నుంచి జనసైనికులు, వీరమహిళలను, నాయకులను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత అడ్వకేట్లు తీసుకోవాలన్నారు. లా నేస్తం కింద న్యాయవాదులకు ఇచ్చే సాయం గురించి వైసీపీ గొప్పలు చెబుతోందన్నారు. న్యాయవాదులకు చేసే సాయం... ప్రభుత్వ ప్రకటనల కోసం ఖర్చు చేసే సొమ్ము కంటే చాలా తక్కువని అన్నారు. జనసేన పార్టీ లీగల్ సెల్ రాయలసీమ ప్రాంతీయ సమావేశం శనివారం కర్నూలు నగరంలో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా మనోహర్ గారు పాల్గొన్నారు. ( మిగతా 3 లో )


ఉప ముఖ్యమంత్రికి సవాల్ విసిరిన Dr యుగంధర్ 5

అండర్ పాసింగ్ బ్రిడ్జి కొరకు జనసేన నాయకుల పోరాటం 6

జనసైనికులను వెలివేయాలని వైసీపీ నాయకులు చెప్పటం దారుణం 7

చీమలపాడు బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి 8


## అనంతలో టి.సి.వరుణ్ ఆధ్వర్యంలో జనసేన రక్షిత మంచినీరు




అనంతపురం ( జనస్వరం ) : అనంత నగర ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యల పరిష్కారానికి జనసేన జిల్లా అధ్యక్షులు & అర్బన్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ టి.సి.వరుణ్ గారు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఇదివరలో గుంతల మయమైన అనంత రోడ్ల దుస్థితి పరిశీలించిన వరుణ్ గారు జనసేన శ్రేణులను సమేకం చేసి శ్రమదాన కార్యక్రమం ద్వారా ఫోన్ కాల్ చేసిన వెంటనే ఆయా కాలనీలో ఏర్పడ్డ రహదారుల గుంతలను పూడ్చి వేసే కార్యక్రమాన్ని నిర్వహించిన విషయం విధితమే. మిగతా 6లో...

## మరణించిన జనసైనికుడి కుటుంబానికి రూ. 5 లక్షల భీమా అందజేత

న్యూస్ ( జనస్వరం ) : పుట్టపర్తి నియోజకవర్గం మామిళ్ళకుంటకు చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడు ఎమ్.శ్రీనివాసులు ప్రమాదంలో మరణించారు. ఆయన కుటుంబ సభ్యులను పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ గారు పరామర్శించి రూ.5 లక్షల బీమా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా నాయకులు పాల్గొన్నారు.



## అనంతపురంలో "ఇంటింటా జనసేన" కార్యక్రమం



అనంతపురం ( జనస్వరం ) : నియోజకవర్గంలో నారాయణపురం సర్కిల్ లో ప్రజలతో మమేకమై జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఏ ఆశయ సాధన కోసమైతే జనసేన పార్టీని స్థాపించారో... ఆ ఆశయాలను వివరిస్తూ స్థానిక ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేన పార్టీ ఆవశ్యకతను, క్రియాశీలక సభ్యత్వ ఆవశ్యకతను తెలియజేయడం జరిగింది. జనసేనపార్టీ సిద్దాంతాలను, పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో జనసేన ప్రభుత్వం ద్వారా ప్రజా సంక్షేమ పాలన అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం అనంతపురం అర్బన్ లో గడపగడపకూ తిరుగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షులు మురళీకృష్ణ, పాల్గొన్నారు.

# నా ఆత్మకథ – తీరని వ్యధ : విశాఖ ఉక్కు

## ఎడిటోరియల్

సమస్త ఆంధ్ర ప్రదేశ్ ప్రజానీకానికి నమస్కారం....

నేను గుర్తున్నానా.. ఉండే ఉంటాను... మీరు మీ హక్కు గా పోరాడి సాధించుకున్న 'విశాఖ ఉక్కు' ను నేను. ఉద్యమ స్ఫూర్తితో ఊపిరిలూదిన 'ఆంధ్రుల హక్కు'ను నేను. మీ మహా సంకల్పానికి ప్రతీకను, తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని, భారత భూమి కీర్తి పతాకాన్ని, ఉత్తరాంధ్ర కిరీటంలో నవరత్న భాసితాన్ని, మీ ఆకాంక్షలు నెరవేర్చిన విశాఖ ఉక్కు పరిశ్రమను, దగాపడిన దారుల్లో మీకు ఎదురుపడిన విజయ కేతనాన్ని, మీరు కోరుకున్న కీర్తి కిరీటాన్ని, మీ ఘన చరిత్రకు గర్వ కారణాన్ని నేను...

దాదాపు అర్ధశతాబ్దం దాటిన నా అనుభవాల ప్రయాణాన్ని మీతో పంచుకోవాలని, నా తీరని వ్యధ తెలుపుకుందామని మీ ముందుకు వచ్చాను దయచేసి నాకోసం మీ విలువైన సమయాన్ని కేటాయించండి. నేను ఒక ప్రతిష్ఠాత్మక ఉక్కు పరిశ్రమగా నిలబడ్డాను అంటే దానికి కారణం మీరే, నన్ను నిలబెట్టింది మీరే, నా ధైర్యం మీరే, నా స్థైర్యం మీరే... 1953 లో భాషా ప్రయుక్త రాష్ట్రంగా మద్రాసు రాష్ట్రం నుండి విడిపోయి రాజధానిని కోల్పోయి, అభివృద్ధికి దూరమైన అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతా ఒక్కటై ముక్తకంఠంతో పోరాడి సాధించుకున్న విజయానికి తార్కాణాన్ని. పరాయి పాలన నుండి స్వతంత్ర్యం సిద్ధించిన అనంతరం దేశాభివృద్ధి కొరకు ఏర్పాటు చేసుకున్న పంచవర్ష ప్రణాళికల్లో మొదటి 3 పంచవర్ష ప్రణాళికల్లో మన ఆంధ్ర రాష్ట్రం విస్మరించబడింది. అలాంటి సమయంలో నాలుగో పంచవర్ష ప్రణాళిక లో భాగంగా దేశంలో మరో రెండు ఉక్కు పరిశ్రమలను అందులోనూ దక్షిణ భారత దేశంలో ఒక కర్మాగారం ఏర్పాటు ప్రతిపాదన మన రాష్ట్రానికి ఆశా కిరణంలా కనిపించింది. పారిశ్రామికంగా అభివృద్ధి జరిగితే మన రాష్ట్ర అభివృద్ధికి బాట ఏర్పడుతుందని భావించి, మన రాష్ట్రంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు కొరకు కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలనే ఆలోచనకు అంకురార్పణ జరిగింది. 1964 శాసనసభ శీతాకాల సమావేశాల్లో పంచ వర్ష ప్రణాళిక పై చర్చ జరిగినప్పుడు ఉక్కు కర్మాగారం ఏర్పాటు ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున అప్పటి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి గారు శ్రీకారం చుట్టారు. ఈ ప్రతిపాదనకు అప్పటి ప్రతిపక్ష రాజకీయ పార్టీల నాయకుల నుండి కూడా మద్దతు లభించింది. దశాబ్ద కాలం పంచవర్ష ప్రణాళికల్లో ఆంధ్రప్రదేశ్ కు అన్యాయం జరిగిందని జనం కూడా అసంతృప్తి తోనే ఉన్నారు.

రాజకీయ ప్రాబల్యమో, నిర్లక్ష్యమో, మన ఆంధ్రప్రదేశ్ అంటే చిన్న చూపో తెలియదు కాని అప్పటికే ఉత్తర భారతదేశంలో రూర్కెలా (ఒడిశా), భిలాయ్ (మధ్యప్రదేశ్), అసన్‌సోల్ (పశ్చిమబెంగాల్)లలో మూడు కర్మాగారాలు ఏర్పాటైనాయి. కానీ మన రాష్ట్రం మీద శీతకన్నే... కొత్తగా స్థాపించే ఉక్కు కర్మాగారాల్లో 4 వది బొకారో (బీహార్)లో నెలకొల్పాలని నిర్ణయం తీసుకున్నారు. 5వ కర్మాగారాన్ని దక్షిణ భారతదేశంలో ఏర్పాటు చేయాలన్న ఆలోచనను అందిపుచ్చుకోవాలన్న మన రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ లోనే నెలకొల్పాలి అని పట్టుబట్టారు. ఉక్కు పరిశ్రమ స్థాపించాలంటే అంత సులువు కాదు అక్కడి పరిస్థితులను అధ్యయనం చేయాలి అనుకూలంగా నివేదిక రావాలి. మన దురదృష్టం మన వెంటే ఉంది హిందూస్థాన్ స్టీల్స్ వారిచ్చిన నివేదిక మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిపాదిత స్థలం విశాఖపట్నం అనువుగా లేదని నివేదిక అప్పటి మన ఆంధ్ర రాష్ట్రానికి చెందిన శ్రీ నీలం సంజీవ రెడ్డి గారు కేంద్రంలో ఉక్కు శాఖా మంత్రి ఆయన 1965 జనవరి 27న బ్రిటిష్, అమెరికన్ స్టీల్ వర్క్స్ ఫర్ ఇండియా కన్సార్షియం(BASIC) అనే ఒక సాంకేతిక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేశారు. దేశంలోని విశాఖపట్నం, గోవా, హోస్పేట, సేలం, నైవేలి ప్రదేశాలను పరిశీలించి, ఉక్కు పరిశ్రమ స్థాపనకు అనుకూల పరిస్థితులు, ప్రదేశాన్ని గుర్తించి నివేదికను అదే సంవత్సరం జూన్ 25న ఇచ్చారు. దక్షిణాదిలో సముద్రతీరాన్ని కలిగి ఉన్న విశాఖపట్నం, హోస్పేట ఉక్కు పరిశ్రమ స్థాపనకు అనువైన ప్రదేశాలుగా నివేదిక ఇచ్చారు. రవాణా సౌకర్యానికి వీలుగా ఓడరేవు ఉండటం అదనపు సౌలభ్యంగా విశాఖపట్నం ఎంపిక అనివార్యం అవుతుందని, కేంద్రం విశాఖపట్నంలోనే ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేస్తుందని ప్రజలు బలంగా విశ్వసించారు. ఒక భారీ పరిశ్రమ ఏర్పాటైతే జరిగే అభివృద్ధి, ఉపాధి అవకాశాలు అంచనాలు మించసాగాయి. ఏర్పాటు ప్రకటనలో అలసత్వం, జనాల అసంతృప్తి కాస్తా ఆందోళనకు దారి తీశాయి. ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షను తెలుపటానికి గాంధేయవాది శ్రీ తెన్నేటి విశ్వనాథం గారి




సారధ్యంలో ఒక అఖిలపక్ష కార్యాచరణ కమిటీ ఏర్పడి ప్రజాభిప్రాయాన్ని ఉక్కుకర్మాగార ఏర్పాటుకు ఊతం ఇచ్చేలా మార్చగలిగారు.

నాటి ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి గారు విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు హామీ ఇచ్చారు. కానీ కర్మాగారం ఏర్పాటుకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి గారి ఆకస్మిక మరణంతో శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ఉక్కు కర్మాగారం ఊసే లేదు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా 1965 జూలై శాసనసభ సమావేశాలలో దేశంలో ఏర్పాటు చేసే 5 వ ఉక్కు కర్మాగారం ఏర్పాటయ్యే ప్రాంత ప్రకటన విషయమై ప్రజల్లో నెలకొన్న సందిగ్ధత, అత్యవసరంగా గుర్తించాలి అని తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కానీ దేశ ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల కారణంగా 5 వ ఉక్కు కర్మాగారం ఏర్పాటు సాధ్యం కాదు అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ సెప్టెంబర్ లో తెలిపారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు ఒక కారణం అయితే దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక నుండి కూడా ఉక్కు కర్మాగారం తమ రాష్ట్రాలలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు రావటం మరోకారణం. ఇది కాక తమిళనాడు ముఖ్యమంత్రి సేలంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు హామీ ఇచ్చిందని ప్రకటించడం, ఇంకో రాష్ట్రానికి ఉక్కు కర్మాగారం ఇచ్చేస్తారనే ఊహాగానాల మధ్య మన ఆంధ్ర రాష్ట్రం ఇంకోసారి తీవ్ర అన్యాయానికి గురౌతున్నామని భావించారు దశాబ్దాల దాగుడు మూతలు, ఏళ్ల తరబడి వెనుకబాటు, అన్నీ నడమంత్రంగా నష్టపోవటం, అభివృద్ధిని అర్ధాంతరంగా వదులుకోవడం, సానుకూలత లేని రాజకీయాలు, కేంద్ర ప్రభుత్వ నిరాదరణ, అనుకూలత ఉండి అవకాశాలు అందుకోలేకపోతున్నాం అనే అసంతృప్తి ఆవేదనగా మారి "విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు" నినాదంతో ప్రజలు ఉద్యమ బాట పట్టారు.

అక్టోబర్ 15న గుంటూరుకు చెందిన అమృత రావు విశాఖపట్నం నుండి ఆమరణ నిరాహార దీక్ష మొదలు పెట్టారు. ఒక్కొక్కరుగా ప్రజలు, విద్యార్థులు, రాజకీయ పార్టీలు ఒక్కటై నిరసనలు తెలపటం, విద్యాసంస్థల బహిష్కరణ, బంద్ లు, నిరాహార దీక్షలు, బహిరంగ సభలు ఏర్పాటు చేసి ఉద్యమాన్ని ఉరకలు పెట్టించారు. ప్రముఖుల ఉపన్యాసాలు, చర్చలు ఉత్తేజాన్ని నింపేవి. ఆవేదన ఆగ్రహ జ్వాలాలుగా మారి ఎగసిపడిన సమయాన అన్యాయం జరుగుతుందన్న ఆందోళన చేపట్టిన చోట సమన్యాయం కోసం ఆరాటం మొదలై పోరాటంగా మారిన రణఘట్టంగా మారాయి విద్యార్థులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరసన ప్రదర్శనలు ఉద్రిక్తంగా మారాయి అసహనం, ఆవేశం ఆందోళన కారుల అసహనం, ఆవేశం మూల్యం కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం. ఆందోళన కారులను నిలువరించాలని, ఆస్తుల విధ్వంసం అడ్డుకోవాలని పోలీసులు జరిపిన కాల్పుల్లో ఉద్యమ సాక్షిగా 32 మంది ప్రాణాలు కోల్పోయారు ఒక్క రోజులో 32 మంది ప్రాణాలు కోల్పోవడం కేంద్ర ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేసింది అనే చెప్పాలి. తప్పనిసరిగా ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు ఒక ఉపసంఘం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన చేయాల్సివచ్చింది. ఉక్కు కర్మాగార ఏర్పాటు ప్రతిపాదన, పోలీసుల కాల్పుల పై న్యాయ విచారణ కోరి ప్రభుత్వం తిరస్కరించటంతో ప్రతిపక్ష పార్టీల ఎంఎల్ఏ లు 67 మంది, యంపీలు 4 గురు రాజీనామా చేయటం అప్పట్లో ఒక సంచలనం. అంతటి నిస్వార్థ రాజకీయ భావాలు ఉండటం వల్ల సాధ్యం అయింది. 1970 లో విశాఖ ఉక్కు కర్మాగారం, స్థల పరిశీలనకు కమిటీ ఏర్పాటుకు పార్లమెంట్ లో అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటన చేశారు.

నిర్మాణానికి భూసేకరణ కోసం కురుపాం జమీందార్లు 600 ఎకరాలు భూమిని దానం చేశారు. ఇంకా ఎంతో మంది రైతులు అభివృద్ధికి వేసే బాటల్లో తమ అడుగులు కలిపి ఉక్కు కర్మాగారం కోసం తమ భూములు ఇచ్చారు. 26000 ఎకరాల విస్తీర్ణం అంటేనే ఎందరి ముందడుగుల ఫలమో అర్థం చేసుకోవాలి.

1971 – జనవరి 20 న ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిపించారు.

1972 -సాధ్యాసాధ్యాల నివేదిక

1974 -మొదటి దశ స్థల సేకరణ

1975 -M/S దస్తూర్ & కో సలహాదారుగా నియామకం ద్రవ్య ఉక్కు తయారీ కర్మాగార ఏర్పాటుకు ప్రతిపాదనలు

1977 – కర్మాగారం నిర్మాణానికి నిధులు మంజూరు.

1981 – రష్యా సహకారంతో నిర్మాణానికి ఒప్పందం (కోక్ ఒవెన్, సెగకొలిమి, సింటర్ ప్లాంట్)

1982 – బ్లాస్ట్ ఫర్నేస్ నిర్మాణం.

1982 -భారతీయ ఉక్కు సంస్థ (SAIL) నుండి వేరుపడి రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్ (RINL) ఏర్పడింది.

1990 – ఉత్పత్తి ప్రారంభమైంది.

1992 – పూర్తి స్థాయిలో ఉత్పత్తి ప్రారంభం అప్పటి ప్రధాని శ్రీ పి. వి నరసింహారావు గారు జాతి ప్రజలకు అంకితం ఇచ్చారు.

1994 – కోట్ల లాభాలను ఆర్జించి అగ్ర స్థానానికి చేరుకుంది

1998 – సొంత నిధుల కొరత సొంత గనులు లేక పోవడం వల్ల ఖాయిలా పడ్డ పరిశ్రమ జాబితాలో చేరింది

2000 – కార్మిక సంఘాల పోరాటాల ఫలితంగా వడ్డీలను ఈక్విటీ షేర్లుగా కేంద్రం మార్చటం జరిగింది

3.6 మెట్రిక్ టన్నుల నుండి 6.3 మెట్రిక్ టన్నులకి ఉత్పత్తి సామర్థ్యం పెంచేందుకు కర్మాగార విస్తరణ పనులకు 8,692 కోట్ల రూపాయల వ్యయంతో కూడిన పనులను నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ 2009 మే 29న ప్రారంభించారు. నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయలేక పోవటం అంచనాలకు మించిన వ్యయం నిధుల కొరత, సొంత గనులు లేకపోవటం వల్ల నష్టాల బారిన పడిపోయాను. ఈ ఏడాది జూలై లో కూడా 540.8 వేల టన్నుల ఉత్పత్తి సాధించి రికార్డు స్థాయి అమ్మకాలతో లాభాలను సాధించాను. ప్రాణాంతక కోవిడ్ అత్యవసర పరిస్థితుల్లో అపత్కాలంలో ఆయువు పోసే ప్రాణవాయువును సరఫరా చేసిన ఘనత నాదే..

ఏళ్ల తరబడి ఎదురు చూపులు, ఎన్నో అడ్డంకులు, ఎన్నో అవరోధాలు, ఎన్నో పోరాటాలు, ఎన్నో ఒప్పందాలు, ఎన్నో ప్రాణ త్యాగాలు అన్నిటినీ అధిగమించి ఉత్పాదక పెంచుకొని ప్రపంచస్థాయిలో అగ్రగామిగా నిలిచాను. మినీ రత్న స్థాయి నుండి నవరత్న స్థాయికి ఎదిగాను. ప్రాణత్యాగాలతో రక్తాశ్రువుల ధారతో రచించిన ఖనిజ గ్రంథాన్ని రుధిరం స్వేదంగా మార్చుకొని శ్రమించిన చరిత నాది. ముడి ఇనుప ఖనిజం నుండి రకరకాల రూపాల్లోకి మారిపోయే నేను కోట్ల రూపాయలు లాభాలు ఆర్జించినాను. కసాయి పాలకుల కుటిల నిర్ణయాలతో పరాయిగా మారబోతున్న మీ ఉక్కు సంకల్పాన్ని. పోరాడి సాధించుకున్న "విశాఖ ఉక్కు"ను కదా... నిరంతరం మనుగడ కోసం పోరాడుతున్న "ఆంధ్రుల హక్కు"ను కదా. ఆస్తులు ఉన్నా, అప్పులున్నాయని అన్నం పెట్టే అమ్మను వదిలేస్తారా? విపణి వీధిలో అమ్మేస్తారా? నేనూ.. అంతే కదా మీ.. సొంతం కదా. మీ ఆకాంక్షల సౌధంలో నిర్మితమైన కలల పరిశ్రమను కదా... శ్రమశక్తిని నమ్ముకున్న ఖనిజ పరిశ్రమను కదా. ఖండాంతరాలు చేరిన ఖ్యాతిని వదిలేసి... ఒంటరిగా నడవలేని నా నిస్సహాయతను... రాసుకున్న పుటల్లో దాచకండి. కాలం చెల్లిన కాగితాల గీతలు మరచి, ఒప్పందపు రాతలను తలచి, కట్టుకున్న ఆశల హర్మ్యాలు, ఇసుక గూళ్లలా కూలిపోతుంటే, ఇనుప రాయిని నేను సైతం, నిప్పుల కొలిమిలో కాలి నీరై పోతున్నా, గతమెంతో ఘన కీర్తి సాధించిన నేను. స్వగతంలో రోదిస్తూ పరాయిని అయిపోతున్నాను. వైభవాన్ని చూసిన చోట విషాదం మిగిలింది. పోరాడలేక అలసిపోయి నిశ్శబ్దంగా నిలబడి ఉన్నాను. సంద్రపు ఘోషని మించిన నా గుండె గోసను వినిపించటానికి శక్తిని కూడగట్టుకుంటున్నాను. నాడు లక్ష్య సాధనకు లక్షల గొంతులు సాయం ఇచ్చి నడిపించారే... నేడూ ఆ గొంతుకలు అరువు ఇవ్వండి. నన్ను పరాయి కానీయకుండా కాపాడండి.

#Written By
@Krupa_JSP ( ట్విట్టర్ )

( మొదటి పేజీ తరువాయి ) : ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ... "స్వాతంత్ర్య ఉద్యమ సమయం నుంచి లాయర్లు రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. సమాజానికి తమ వంతు మంచి చేయాలనే తపనతో న్యాయవాదులు రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనేవారు. గతంలో చాలా సహజంగా ఈ ప్రక్రియ జరిగేది. విదేశాలలోపాటు మన దేశంలో న్యాయవాదులు ప్రజా పోరాటాలు చేసి మంచి నాయకులుగా గుర్తింపు తెచ్చుకున్నారు. అందుకు ఉదాహరణే మహాత్మగాంధీ. ఇలా ఎంతోమంది మహనీయులు న్యాయవాది
వృత్తి నుంచి ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంలో రాజకీయాల్లోకి వచ్చి మంచి నాయకులుగా ఎదిగారు. పార్టీ నుంచి ఏర్పాటైన మొట్ట మొదటి విభాగం లిగల్ సెల్లే జనసేన పార్టీని స్థాపించిన తరువాత ఎన్నో కసరత్తులు చేసి పవన్ కళ్యాణ్ గారు న్యాయ విభాగాన్ని ఏర్పాటు చేశారు. పార్టీలో ఏర్పాటైన మొట్టమొదటి విభాగం న్యాయ విభాగమే. ఎంతో మంది మేధావులలో చర్చించి న్యాయ విభాగాన్ని ఏర్పాటు చేశారు.

*** వైసీపీకి అధ్యక్షుడెవరో వాళ్ళకే తెలియదు**

వైసీపీకి విజయమ్మ రాజీనామా చేస్తున్నారనే వార్తను సోషల్ మీడియాలో ఫార్వర్డ్ చేసినందుకు కర్నూలు జిల్లాకు చెందిన జనసైనికుడిని అక్రమంగా అరెస్టు చేసి కొట్టారు. చివరకు ఆ మాటే నిజమైంది. వైసీపీకి శాశ్వత అధ్యక్షుడిగా ఉండాలని జగన్ రెడ్డి గారు తీర్మానం చేయించుకున్నారు. ఎన్నికల సంఘం తిప్పి పంపించింది. వైసీపీకి అధ్యక్టుడెవరో వాళ్ళకే తెలియదు. అలాగే పార్టీ రాష్ట్రఅధికార ప్రతినిధి శ్రీ కూసంపూడి శ్రీనివాస్ టీవీలో వచ్చిన ఆర్టికల్ ను ఫార్వర్డు చేసినందుకు అరెస్ట్ చేసేందుకు ప్రయత్నించారు. కిరణ్ రాయల్ ను ఎంతలా ఇబ్బంది పెట్టారో మనందరికీ తెలుసు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీసం నామినేషన్ కూడా వేయనివ్వలేదు. పోలిసులే మన అభ్యర్థులను నిర్భందించారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా ఏదైనా సమస్య వస్తే పార్టీకి ముందుగా గుర్తొచ్చేది న్యాయ విభాగం. జనసేన పార్టీకి కొండంత అండ న్యాయ విభాగమే.

*** ప్రభుత్వ తీరును వెల్లడిస్తున్నారని వేధిస్తున్నారు**

ప్రజాభిప్రాయాన్ని నిర్భయంగా ప్రచరిస్తుందనే ఈనాడు పత్రికపై ప్రభుత్వం కక్ష కట్టింది. రామోజీరావు, ఆయన కుటుంబ సభ్యులపై కేసులు పెట్టి వేధిస్తుంది. ఈనాడులో ప్రభుత్వ వైఫల్యాలను వెల్లడిస్తూ కథనాలు ఇస్తున్నారు. అందుకే మార్గదర్శిపై కేసులు పెడుతున్నారు. వందలాది పోలిసులలో ఆడిట్ సంస్థలపై దాడులు చేసి డ్యాక్యుమెంట్లు పట్టుకెళ్లిపోయారు. ఒక పోలిస్ అధికారి అయితే ఏకంగా ఢిల్లీ వెళ్లి ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టాడు. కాకినాడలో జయలక్ష్మి కో ఆపరేటివ్ బ్యాంకులోలో రూ. వందల కోట్లు దుర్వినియోగం అయితే కనీసం కేసు పెట్టలేదు. బాధితులను పట్టించుకునే నాథుడే లేడు. ఒక ఎమ్మెల్సీ తన డ్రైవర్ ను చంపేస్తే అరెస్టు చేయడానికి కూడా వెనకాడారు. అప్పుడు న్యాయవాదులు అందరూ పోరాటం చేస్తే అరెస్టు చేశారు.

*** అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో న్యాయవాదులను నియమిస్తాం**

సామాన్యుడి తరఫున గళం విప్పుతున్నామనే జనవాణి కార్యక్రమాన్ని బలవంతంగా అడ్డుకున్నారు. మూడు రోజులపాటు హోటల్ రూమ్ లోనే నిర్భందించారు. సమస్యలపై పోరాడుతున్న ఉత్తరాంధ్ర యువతపై అక్రమ కేసులు పెడుతున్నారని పార్టీ దృష్టికి రావడంలో ఆ ప్రాంతంలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక న్యాయవాదిని నియమించాం. రాష్ట్రంలో 1021 పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. ప్రతి పోలిస్ స్టేషన్ పరిధిలో న్యాయవాదిని నియమించి జనసైనికులు, వీరమహిళలకు అండగా నిలబడాలనేదే పార్టీ లక్ష్యం. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్జులకు న్యాయ విభాగం అండగా నిలబడాలని" కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ న్యాయవిభాగం ఉపాధ్యక్టులు ఏవీఎన్ఎస్ రామచంద్రరావు, కర్నూలు జిల్లా లీగల్ సెల్ ప్రెసిడెంట్ సీవీ శ్రీనివాస్, చిత్తూరు జిల్లా లిగల్ సెల్ ప్రెసిడెంట్ ఎ. అమర నారాయణ, అనంతపురం లిగల్ సెల్ ప్రెనిడెంట్ జి. మురళికృష్ణ, కడప జిల్లా లిగల్ సెల్ ప్రెసిడెంట్ కరుణాకర్ రాజులో పాటు వివిధ జిల్లాల లిగల్ సెల్ ప్రెసిడెంట్లు, లిగల్ సెల్ విభాగం సభ్యులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ నుండి సింహాచలం వరకు మహాపాదయాత్ర, జనసేన మద్దతు

విశాఖపట్నం ( జనస్వరం ) : విశాఖ ఉక్కు నిర్వాసితులు ఎంప్లాయిస్ పోరాట కమిటీ తలపెట్టిన స్టీల్ ప్లాంట్ నుండి సింహాచలం వరకు మహాపాదయాత్రకు మద్దతుగా జనసేన పార్టీ తరపున భీమిలి నియోజకవర్గ ఇంచార్జి డా. సందీప్ పంచకర్ల గారు మద్దతు తెలిపి పాదయాత్రలో పాల్గొనడం జరిగింది. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ పరంగా కాకుండా ప్రభుత్వ కొనసాగించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై చొరవ తీసుకోవాలని డిమండ్ చెయ్యడం జరిగింది. స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరంగా కాకుండా మొదటి నుండి నిజాయతీగా పోరాడుతుంది జనసేనపార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గారు అని పత్రికా ముఖంగా తెలియజేయడం జరిగింది. ఈ పాదయాత్రలో జనసేన పార్టీ నాయకులు బీ.వీ.కృష్ణయ్య, 98వ వార్డు నాయకులు మజ్జి సూరిబాబు, శ్రీను, ప్రసాద్, అనిల్, రంగా, సురేష్, రాజేష్, జనసైనికులు, విశాఖ ఉక్కు నిర్వాసితుల ఐక్య సంఘం, విశాఖ ఉక్కు నిర్వాసితుల కాంట్రాక్ట్ గా లేబర్ యూనియన్, ప్రజా సంఘాలు,ఎంప్లాయిస్ యూనియన్, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## రాజంపేటలో జోరుగా 84వ రోజు పవనన్న ప్రజాబాట

రాజంపేట ( జనస్వరం ) : మందపల్లి పంచాయితీ, పులుపుతూరు పంచాయతీలోని పలు గ్రామాలు అడవిరాశిపల్లి, రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ ఆదేశాల మేరకు పవనన్న ప్రజాబాట ముందుకు తీసుకువెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో అక్కడ ఉండే ప్రజలు ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం డ్యాం తెగిపోయినా ఇంతవరకు ఈ గవర్నమెంట్ ద్వారా ఏ ఒక్క రూపాయి కూడా రాలేదని ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య, జనసేన నాయకులు పోలిశెట్టి శ్రీనివాసులు, కొత్తూరు వీరయ్యచారి, హేమంత్, జనసేన వీర మహిళలు జెడ్డా శిరీష, మాధవి తదితరులు పాల్గొన్నారు.



## ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కి ధన్యవాదాలు తెలిపిన గాదె వెంకటేశ్వరరావు

గుంటూరు ( జనస్వరం ) : జనసేన పార్టీ కృషి ఫలితంగా శనివారం సాగర్ కుడికాలువకి నీళ్లు వదిలిన ఇరిగేషన్ అధికారులు. జనసేనపార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన, ప్రజల మంచి కోసం పోరాడుతూనే ఉంటుంది. ఈ సందర్భంగా మేము చేసిన పోరాటానికి ఫలితంగా మాకు సహకరించిన అధికార పార్టీ నాయకులకు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారికి మా పార్టీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. ఈ పోరాటంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ ద్వారా పోరాటాలు చేసి ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి పనులు చేయిస్తామని అన్నారు.



## నాలోస్వరం

వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చి 4 ఏళ్ళు గడిచినా ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏదో కూడా చెప్పలేని అసమర్ధత.

రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో కూడా చెప్పలేని అసమర్థ మంత్రి సంబంధిత శాఖను గాలికి వదిలేసి, అవాకులు చెవాకులు పెలేందుకు మాత్రం ముందు వరుసలో ఉంటారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి మాట తప్పిన వైనం. సినిమా టికెట్లు సామాన్యులకు అందుబాటులో ఉండడం కోసమే రేట్లు తగ్గిస్తున్నామని చెప్పి తిరుమలలో గదులను సామాన్యులకు అందనంత దూరం చేసిన పొంతనలేనితనం.

ప్రతి సంవత్సరం జనవరి ఒకటవ తారీఖున నిరుద్యోగులకు వరంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పి ఆ ఊసే ఎత్తని మడమ తిప్పేతనం. మద్యపానం నిషేధించడమే లక్ష్యంగా మద్యం రేట్లు పెంచుతున్నామని చెప్పి ఇప్పుడు ఆ మద్యమే ముఖ్య ఆదాయ వనరుగా మారింది అనేది జగమెరిగిన సత్యం. అన్నపూర్ణగా ప్రసిద్ధి చెందిన రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసి, కౌలు రైతులను, వారి ఆత్మహత్యలను పట్టించుకోని మోసపూరిత ప్రభుత్వం. రాయి, రప్పా, మన్ను, మిన్ను కాదేదీ దోపిడీకి అనర్హం. అభివృద్ధికి పాలసీలు చేయరు దోచుకునే దారుల కోసం పాలసీలు రూపొందించడం. మౌలిక సదుపాయాల కల్పన లేదు దారి తెన్ను లేదు అన్నట్లు రోడ్లన్నీ గుంతల మయం. ఆఖరికి చెత్త మీద కూడా పన్ను వసూలు చేస్తున్న చెత్త ప్రభుత్వం. విద్యుత్తు సంస్థల కు చెల్లించాల్సిన బకాయిలు టాప్ అప్ చార్జీల పేరిట, వసూలు చేస్తూ, విద్యుత్ ఛార్జీలు భారీగా పెంచిన సామాన్యులకు భారం పెంచడం. నూతన విద్యా విధానం అంటూ పేదలకు అందుబాటులో ప్రభుత్వ పాఠశాలలు లేకుండా మూసి వేసి, విద్యార్థులను ఇబ్బంది పెట్టడం తప్ప చేసిన మంచి ఏముంది? ఫీజు రీ ఎంబర్స్మెంట్ లేదు, విదేశీ విద్యా స్కీముకి పేరు మార్చి ప్రచార ఆర్భాటమే కానీ నిధులు మంజూరు ఉండదు.

ప్రకృతి వనరులను సర్వ నాశనం కొండలు పిండి చేస్తూ, అడవులను నరికేస్తూ, మడ అడవులు ధ్వంసం కోర్టు చేత తిట్లు తినటం, రిషి కొండను తొలిచి విధ్వంసం కప్పి పుచ్చుకునేందుకు గ్రీన్ పరిచేంత అవివేకం పరిశ్రమలలో కాలుష్య నివారణలు చర్యలు లేవు, ప్రమాద నివారణ , పరిశ్రమల కు స్థితిగతులకు సమీక్షించుకునే ఆడిట్ లేదు. గ్రామ పంచాయతీల నిధులు, ఎస్సి, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మళ్లించి నవరత్నాల పేరిట మోసం చేయటం. స్కూల్స్, ప్రభుత్వ భవనాలకు, జాతీయ జెండా, జాతిపిత విగ్రహాలకు పార్టీ రంగులు వేసి న్యాయస్థానం మొట్టికాయలు వేస్తే మార్చటం ప్రజాధనం దుర్వినియోగం తప్ప ఒరిగింది ఏమి లేదు. దిక్కు, దశ లేని దిశ చట్టం, కేంద్రం రెండుసార్లు తిప్పి పంపినా, ఆమోదం లేకపోయినా రాష్ట్ర ప్రభుత్వం దాన్నే చట్టంగా ప్రచారం.

మహిళపై అత్యాచారాలు, అఘాయిత్యాల కేసుల్లో ఏపీ మొదటి 10 స్థానాల్లో ఉన్నా నిమ్మకు నీరెత్తినట్లు మౌనంగా ఉన్న ప్రభుత్వం. "గన్ కంటే ముందు జగన్ వస్తాడని" ప్రగల్భాలు అత్యాచారాలపై ప్రశ్నిస్తే తల్లిదండ్రుల పెంపకం ప్రస్తావించే మహిళ మంత్రులు. రక్షణకలిపించని అధికారం, భాదితులకు న్యాయం చేయని చట్టం చేసి ప్రచారం తప్ప పైసా ఉపయోగం లేదు.

సొంత ఇంటి కల కన్న ప్రజలకు కడకండ్లు ఈ జగనన్న ఇళ్లు. స్థలం సేకరించటం, స్థలం కేటాయించటం, నిర్మాణానికి నిబంధనలు, నిర్మించాలని ఒత్తిడులు లోప భూయిష్ట విధానాలు వెరసి జనన్న ఇళ్లు పేదలకు కన్నీళ్లుగా మారిపోయింది. ఇక అప్పులు చేయటంలో కనిపించే అభివృది గ్రాఫ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయటం లో కనిపించదు. ఏడాదిలో చేయాల్సిన అప్పును ఆరు నెలల్లో చేసేసి. వచ్చే ఆరు నెలలు అదనపు అప్పుల కోసం కేంద్రాన్ని అడగటమో, ఆస్తులు అమ్మటమో తాకట్టు పెట్టటమో చేయాలి.

ఇదేమిటి అని ప్రశ్నిస్తే వ్యక్తిగత దూషణలు చేస్తారు తప్ప సరైన సమాధానం చెప్పలేని సమర్ధ ప్రభుత్వం, ప్రభుత్వం లో పదవులు అనుభవిస్తున్న మంత్రులు. చేసిన అభివృద్ధి ఉంటే చెప్పగలరు చేయని, అడ్రెస్ లేని పనిని చెప్పలేక ఈ పాట్లు, అధిష్టానం మెప్పుకోసం చేసే సర్కస్ ఫీట్లు. ఈ లాంటి దుస్థితిలోకి వెళ్లిపోయిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని దేవుడే కాపాడాలి.

# క్రాంబే రోడ్డుకు ఖుద్దూస్ రోడ్డుగా నామకరణం చేయాలి

**విజయవాడ, (జనస్వరం) :** ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వం 42వ డివిజన్ అధ్యక్షులు తిరుపతి సురేష్ అనూష ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ విజయవాడ నగర అధ్యక్షులు మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భవానిపురం ప్రియదర్శిని కాలనీలో పర్యటించారు. ఇంటింటికి కరపత్రాలు పంచుతూ స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రజలు మహేష్ తో రాజధాని అమరావతి ప్రాంతంలో ఇల్లు ఇస్తామని హామీ పత్రాలు ఇచ్చారని, నేటి వరకు మాకు ఇల్లు చూపించకుండా మోసం చేస్తున్నారని, మా సొంత ఇంటి కలని కలగానే మిగిల్చి కల్లబొల్లి మాటలు చెబుతున్నారని, అకారణంగా సాకులు చూపుతూ పెన్షన్లు తొలగించారని, ప్రకాశం జిల్లా పొదిలి నుంచి వలస వచ్చిన యాదవ రాజు మాట్లాడుతూ విజయవాడలో బ్రతుకుదాం అనుకుంటే ఇక్కడ ఉపాధి లేక తిరిగి మా సొంతప్రాంతాలకు వెళ్ళిపోతే అద్దెబారాలైన తగ్గుతాయని ఆవేదన వెలిబుచ్చారని, ఇసుక దొరక్క పోవడం వలన వారానికి కేవలం మూడు నుంచి నాలుగు రోజులు మాత్రమే పనులు చేసుకుంటున్నామని అందువల్ల ఇల్లు గడడం చాలా కష్టంగా ఉందని, నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగాయని ఆదాయం సరిపోక నానా అవస్థలు పడుతున్నామని, అద్దెదారులకు కూడా కరెంటు బిల్లు సాకుగా చూపించి పెన్షన్ రద్దు చేయడం అత్యంత దారుణమని స్థానికులు మహేష్ వద్ద వాపోయారు.



• ఖాళీ స్థలం కనబడితే కబ్జా :

ట్రెండ్స్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలం హౌసింగ్ బోర్డ్ చెందిందని ఈ ఖాళీ స్థలాన్ని కబ్జా చేయడానికి అధికార పార్టీ నాయకులు నానా ప్రయత్నాలు చేస్తున్నారని, ఇక్కడ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేసి పెద్ద ఎత్తున సొమ్ము చేసుకునేందుకు అడ్డదారులు తొక్కుతున్నారని అందుకనే ఇక్కడ చెత్తతో నింపుతున్నారని స్థానికులు తెలియజేశారు. అదేవిధంగా ప్రియదర్శిని కాలనీలో మరొక మహిళ నా కూతురు అల్లుడు పేరు మీద రిజిస్ట్రేషన్ అయిన స్థలాన్ని స్థానిక కార్పొరేటర్ కొట్టేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని మహేష్ దృష్టికి తీసుకువచ్చారు. మీడియా పాయింట్ వద్ద మహేష్ మాట్లాడుతూ క్రాంబే రోడ్డు బ్రిటిష్ వారు పెట్టిన పేరని అందువల్ల ఈ పేరును తొలగించి ఎస్ఎంఏ కుద్దూస్ గా నామకరణం చేయాలని 2005 – 2010 మధ్య కౌన్సిల్లో తీర్మానం చేశారని, కానీ స్థానిక కార్పొరేటర్ చైతన్య రెడ్డి ఈ పేరుని తీసివేయాలని వేరొక పేరుని ప్రతిపాదించారని, ఇది చాలా అన్యాయం అని కుద్దూస్ పేరుని వ్యతిరేకిస్తే స్థానిక కార్పొరేటర్ చైతన్య రెడ్డి ముస్లిం మైనారిటీల ద్రోహినని, 43వ డివిజన్లో 3 నెలల కిందట అక్రమ నిర్మాణమని వీఎంసీ అధికారులు ఒక భారీ కట్టడాన్ని తొలగించారని కానీ నేడు ఎందుకో ఆ నిర్మాణం సక్రమమైపోయిందని కొట్ల రూపాయల కార్పొరేషన్ కు ఫీజులు ఎగ్గొట్టిన ఎందుకు వియంసి అధికారులు కూల్చడం లేదో నగర ప్రజలకు సమాధానం చెప్పాలని, ఈ రోజున ఈనాడు పేపర్ మొదటి పేజీలో ఈ వార్త వచ్చిందని కమిషనర్ స్వప్నిల్ దీనకర్ ఈ అంశంపై స్పందించడం లేదంటే వారికి ఈ అక్రమ కట్టడంలో అవినీతి పైసలు అంది ఉంటాయని అనుమానించాల్సి వస్తుందని, మేనిఫెస్టోలో తెల్ల రేషన్ కార్డుదారులకు ఉచిత ఇసుక అంశాన్ని, యువతకు పారిశ్రామికవేత్తలుగా తయారు చేసేందుకు ఏడాదికి వడ్డీ లేని పది లక్షల రుణాన్ని అందించే అంశాలను ప్రజలకు మహేష్ తెలియజేశారు, ఎన్ని విమర్శలు చేసినా ప్రచారాన్ని మరింత ఉధృతి చేస్తామని, వైఎస్ఆర్సిపి నాయకుల అవినీతి చెత్త తయారు చేస్తున్నామని తొందరలోనే వారి నిజస్వరూపాన్ని బయటపెడతామని మహేష్ హెచ్చరించారు. స్థానిక డివిజన్ అధ్యక్షులు తిరుపతి సురేష్ అనూష మాట్లాడుతూ వైసీపీకి ఓటేసినందుకు మా భవిష్యత్తు గందరగోళం అయిందని, 4 సంవత్సరాలలో ఒక్క మంచి పని కూడా చేయలేదని, ప్రజలు వారి సమస్యలు తెలియజేస్తుంటే కళ్ళంబట నీళ్లు వస్తున్నాయని అయినా వైసీపీ నాయకుల హృదయం కరగడం లేదని, స్థానిక కార్పొరేటర్ బ్యానర్ల మీద తప్పించి ప్రజల మధ్య ఏనాడు కనబడడం లేదనీ, ప్రజా మద్దతు దమ్ముంటే గెలవాలి ధన బలంతో కాదు, వారాహిని చూడగానే వైసీపీ నాయకులకు వడదెబ్బ తగిలింది, రాబోయే ఎన్నికల్లో వైసీపీ ఓటమి తథ్యమని పశ్చిమంలో పోతిన మహేష్ గెలుపు నల్లేరు మీద నడకేన్ననారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు పగడాల సుబ్బారావు, ఆవుల ప్రసాద్, రామచంద్ర రావు డివిజన్ అధ్యక్షులు కొరగంజి వెంకటరమణ, రెడ్డిపల్లి గంగాధర్, సిగానంశెట్టి రాము, పొట్నూరి శ్రీనివాసరావు, మల్లెపు విజయలక్ష్మి, తమ్మిన లీలా కరుణాకర్, ఏలూరు సాయి శరత్, జెల్లి రమేష్, వెన్న శివశంకర్, స్టాలిన్ శంకర్, బొట్టా సాయి, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**విజయవాడ, (జనస్వరం) :** స్థానిక జనసేన పార్టీ 47 డివిజన్ కార్యాలయంలో ఆదివారం 2000 మందికి మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దాత చింతలపూడి సత్యనారాయణ వాళ్ళ అమ్మ చింతలపూడి కనకదుర్గ జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు గౌరీ శంకర్ మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరం ఉంటే బయటకు రావాలని, అది కూడా గొడుగు తప్పనిసరిగా ఉపయోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ గుండు జితేంద్ర, సభ్యులు పొట్నూరి శంకర్, కరణం దివాకర్, మలపరెడ్డి, అప్పారావు, బసవ రాజేష్, జిల్లెల్ల అనిల్, జి అరవింద్ పాల్గొన్నారు.

# మంగవరం గ్రామంలో " జనం కోసం జనసేన " కార్యక్రమం



**పాయకరావుపేట (జనస్వరం) :** మండలంలోని మంగవరం పంచాయతీ పరిధిలోని ఆదివారం జనంతో" జనం కోసం జనసేన" కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు జనసేన సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి ప్రోత్సాహం తో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జనసేన నాయకులు తెలిపారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజాసమస్యలపై జనసేన పార్టీ ఎప్పుడు పోరాడుతుందని ప్రజలకు తెలియజేశారు. ఒక సారి జనసేన పార్టీ కి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో దొడ్డిపట్ల శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ మామిడిశ్రీను,పేపకాయలలింగాలు,బోడపాటిరాజు,దేశంశెట్టిచిన్న,కట్టానరసయ్య, గాబు శివ, పడాల శివ, పడాల శుభాష్,గట్టెం మల్లి, ఆరుగుల రమేష్ పాల్గొన్నారు

# కొత్తగుంట స్మశానంలో గ్రావెల్ వేయించాలని అధికారులకు జనసేన నాయకుల వినతి

**సర్వేపల్లి ( జనస్వరం ) :** వెంకటాచలం మండలంలోని సర్వేపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న కొత్తగుంట స్మశానంలో గ్రావెల్ తోలించాలన్న సమస్యపై సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందించారు. వెంకటాచలంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ కృష్ణ గారికి సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు వినతిపత్రం అందించారు. బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ సర్వేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఐదు కులాల వారు వాడుకునే కొత్తగుంట స్మశానం వర్షాకాలం వర్షపు నీటితో నిండిపోతే శవాన్ని తీసుకువెళ్లి పుడ్చాడానికి ఎంతో ఇబ్బంది ఉంటుంది. ఈ విషయాన్ని తహసిల్దార్ గారికి వెన్నవిచ్చుకున్న ఆయనకు ఇది రెండవసారి కలిసి మా సమస్యను తెలియజేయడం జరిగింది. అయితే ఈరోజు సానుకూలంగా స్పందించి వెంటనే వీఆర్వో గారిని పిలిపించి మా సమస్యపై స్పందించి అక్కడికి వెళ్లి స్థలాన్ని పరిశీలించి వెంటనే నివేదిక ఇవ్వాలని చెప్పి ఎమ్మార్వో కృష్ణ గారి ఆదేశించడం జరిగింది. వెంటనే వీఆర్వో గారు కూడా వచ్చి ఆ స్థలాన్ని పరిశీలించారు. నివేదికనే మండల రెవెన్యూ అధికారి గారికి అందజేస్తాము త్వరితగతిన మీ సమస్యను పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది. అదేవిధంగా ఎంతమంది పాలకులు సర్వేపల్లి నియోజకవర్గం పరిపాలించి వాళ్ళ చెప్పు చేతల్లో పెట్టుకుంటున్నారని మా నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించే పరిస్థితిలేవు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ బలంగా నిలబడుతుంది అదేవిధంగా 2024లో జనసేన పార్టీ విజయకేతనం ఎగరవేస్తాం మా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటాం అని చెప్పి తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పినిశెట్టి మల్లికార్జున్, తెనాలి రాజేంద్ర, బింకెన కోటేశ్వరరావు, శ్రీహరి, రహీం, అక్బర్, చిన్న, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో సుందరీకరణ ఎక్కడ ?



తెలంగాణ ( జనస్వరం ) : ఎల్ బి నగర్ నియోజకవర్గంలో ఉన్న విద్య సంస్థలలో మౌలిక సదుపాయాలు లేక పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని ఎల్బీనగర్ కోఆర్డినేటర్ తెలంగాణ వీర మహిళ ఆవేద్న వ్యక్తం చేశారు. పొన్నూరు సాయి శిరీష ప్రభుత్వం వెంటనే స్పందించి గవర్నమెంట్ స్కూళ్ళు ని సుందరీకరణ చేయాలని కోరారు. ఎల్ బి నగర్ రింగ్రోడ్డు చౌరస్తాలో శాంతియుత నిరాహారదీక్ష ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి నియోజకవర్గంలో జనసేన ప్రజావేదిక సభ కార్యక్రమం



**అనకాపల్లి ( జనస్వరం )** : అనకాపల్లి మండలం క్లస్టర్-1(అక్కిరెడ్డిపాలెం, గొలగాం, మారేడుపుడి, భట్లపూడి, గోపాలపురం) పంచాయతీల అధ్వర్యంలో జరిగిన జనసేన ప్రజావేదిక సభలో ముఖ్య అతిథిగా జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గం ఇన్చార్జ్ పరుచూరి భాస్కరరావు గారు పాల్గొన్నారు మారేడుపుడి గ్రామం నుండి సభా స్థలం వరకు ఐదు పంచాయితీలలో సుమారు 15కిమీ భారీ బైక్ ర్యాలీ, ఆలయాల దర్శనం, అంబేద్కర్ విగ్రహాలకు నివాళులు అర్పించిన అనంతరం సభ వేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రాబోయే ఎన్నికల్లో జనసేన కు పట్టం కట్టడానికి రాష్ట్ర ప్రజలు అందరూ సిద్ధపడ్డారు అని అన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ రోజు రోజుకి బలపడుతుంది అని అన్నారు. ఇప్పటివరకు జనసైనికులు అందరూ కష్టపడింది ఒక ఎత్తు అయితే ఈరోజు నుండి పోలింగ్ బూత్ లో ప్రజలతో జనసేనకు ఓట్లు వేయించేంత వరకు పడాల్సిన కష్టం ఒక ఎత్తు అని అన్నారు. ప్రభుత్వ పథకాల్లో వైసీపీ నాయకులు ఏ విధంగా అవినీతి చేస్తున్నారో ప్రజలకు వివరించారు. తాను ఎప్పటికీ అనకాపల్లి నియోజకవర్గంలోనే ఉంటానని ఎట్టి పరిస్థితుల్లో అనకాపల్లిని వదిలే ప్రసక్తే లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి గడసాల అప్పారావు మాట్లాడుతూ రాష్ట్రంలో జనసేన గెలుపు, అనకాపల్లిలో జనసేన గెలుపు చాలా అవసరమని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు 40మంది జనసేన తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ భాస్కరరావు గారు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి మండలం నాయకులు గెంజి సత్యారావు, సేనాపతి రవి, బంటు రవి, పేరపు జగదీష్, పిన్నంరజు శివాజీ, గొర్లి ప్రసాద్, వెంకటరమణ, బొచ్చా రమణ, కిషోర్, ముసిలినయుడు, మోహన్, సూర్యచంద్ర రావు, గొల్లవిల్లి సూరిబాబు, వీరమహిళలు పిన్నంరాజు శిరీష, రత్నం, ఐదు పంచాయతీల జనసైనికులు, నాయకులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## జనసేన నాయకులు అతికారి దినేష్ ఆధ్వర్యంలో రంజాన్ ఇఫ్తార్ విందు



**రాజంపేట పట్టణం ( జనస్వరం )** : సిటీ కల్యాణ మండపంలో ఆదివారం జనసేన అసెంబ్లీ నాయకులు అతికారి దినేష్ ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీలకు రంజాన్ ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు అర్హాంఖాన్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శులు నాయుబ్ కమల్, తాతంశెట్టి నాగేంద్ర, పార్లమెంట్ జనసేన నాయకులు ముఖరం చాంద్, కడప అసెంబ్లీ ఇంచార్జీ సుంకర శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన, ఉమ్మడి కడప జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు కత్తి సుబ్బరాయుడు, రాజంపేట జనసేన నాయకులు వేంకటేశ్వర రావు, రెడ్డి రాణి, ఆకుల నరసయ్య, గురివిగారి వాసు, ఆవుల నాగరాజ, పసుపులేటి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన అసెంబ్లీ నాయకులు అతికారి దినేష్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో పవన్ కళ్యాణ్ అమితంగా ఇష్టపడే ముస్లిం మైనారిటీలకు ఇఫ్తార్ విందు భోజనం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని అన్నారు. జనసేన నాయకులు ముఖరం చాంద్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి భజన చేసిన తన సామాజిక వర్గం పూర్తిగా మోస పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జనసేన అధికారంలోకి వచ్చి పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంద న్నారు. నాయుబ్ కమల్ మాట్లాడుతూ మైనారిటీలను జగన్ మోహన్ రెడ్డి నట్టేట ముంచారని ఆరోపించారు. పాలకులను ప్రశ్నించే పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయితే పాలన అద్భుతంగా ఉంటుందని అన్నారు. తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ మా నమ్మకం నువ్వే నంటూ గుబిలి తీసే వారిలా వారి ఎమ్మెల్యేలు ఇండ్ల చుట్టు సిగ్గు లేకుండా తిరుగు తున్నారని, మా నమ్మకం జగన్మోహన్ రెడ్డి కాదని పవన్ కళ్యాణ్ అని అని అన్నారు.

## ఉప ముఖ్యమంత్రికి సవాల్ విసిరిన Dr యుగంధర్ పొన్న



**చిత్తూరు ( జనస్వరం )** : కార్వేటి నగరం మండల కేంద్రం నుండి జనసేన ఇంచార్జి Dr యుగంధర్ పొన్న మాట్లాడుతూ ప్రజల దత్త పుత్రుడు పవన్ కళ్యాణ్ అని, గంగాధర నెల్లూరు చెత్త పుత్రుడు నారాయణస్వామి అని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నారాయణ స్వామి వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని అది మంచి పద్ధతి కాదని, నీ వ్యక్తిగతం చాట భారతమని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధిని ప్రశ్నించే ప్రజలు ఉండాలని, అదే నిజమైన ప్రజాస్వామ్యం అనిపించుకుంటుందని తెలిపారు. ప్రశ్నించే ప్రజలకు సమాధానం చెప్పే బాధ్యత ప్రజాప్రతినిధికి ఉండాలని అప్పుడే ప్రజాస్వామ్యం బ్రతికి ఉందని అర్థం అని తెలియజేసారు. ప్రజాస్వామ్యానికి అర్థం తెలియని ఉపముఖ్యమంత్రి మతిభ్రమించి మాట్లాడడం ఇక విశ్రాంతి తీసుకోవడం మేలనిపిస్తుందని తెలిపారు. ఎందుకు నీకు ఈ రాజకీయ ఆరాటం? ఒక నిరుపేద మహిళ డ్రైనేజీ సమస్యను, ఇంటి నిర్మాణ మంజూరు పత్రం ఇవ్వలేదని ప్రశ్నించడం తప్పా? అని, మండల కేంద్రంలోని పూరిళ్లకు జగనన్న కాలనీ వర్తించదా? అని ప్రశ్నించారు. నిజమైన లబ్ధిదారులు నిన్ను అడగడం ధిక్కారమా? లేదా నువ్వేమైనా దేవుడా? లేదా సృష్టికర్తవా? అని, ఈ ప్రజాస్వామ్య దేశంలో ఓట్లు వేసుకుని విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్న నిన్ను, నిరుపేద బడుగు జీవులు డ్రైనేజీ కాలువలు అడగడం తప్పా? ఎద్దేవ చేసారు. వాళ్ల సమస్యలు మీ దగ్గర చెప్పుకోవడం తప్పా? సమాధానం చెప్పడం నీ వల్ల కాకపోతే వెంటనే రాజీనామా చెయ్ అని డిమాండ్ చేసారు. సంయమనంతో సమాధానం చెప్పలేని ఉపముఖ్యమంత్రి ఎమ్మెల్యే పదవికి అర్హుడు కాదని తెలిపారు. ఓటు వేసిన వారికీ చాలీచాలని బతుకులు, ఓటు వేయించుకున్న వారు విలాస భవంతులు అనుభవిస్తున్నారని అగ్రహం వ్యక్తం చేసారు. రాజకీయ వ్యవస్థలో మార్పు రావాలని, గ్రామాల్లో విప్లవం రావాలని కోరారు. నారాయణస్వామి పోవాలి, జనసేన రావాలని ఉద్ఘటించారు. పద్మ సరస్సు జగనన్న కాలనీ మంజూరులో అవకతవకలు జరిగిందని, నిజమైన లబ్ధిదారులను గుర్తించలేదని, దీనిపై బహిరంగ విచారణకు నేను సిద్ధం. మరి నువ్వు సిద్ధమా స్వామీ? అని సవాల్ విసిరారు. ఇందులో గుర్తించిన వారంతా నిజమైన లబ్ధిదారులైన నిరుపేదలే అని తెలితే! నేను శిరచ్ఛేదనకు సిద్ధం, అలా లేకుంటే., నువ్వు శాశ్వతంగా రాజకీయ సన్యాసం తీసుకుని కుటుంబ వారసత్వానికి ముగింపు పలుకుతావా? అని సవాల్ విసిరారు.

## కళ్యాణదుర్గం నియోజకవర్గంలో జనసేన నాయకులు ఆత్మీయ సమావేశం



కళ్యాణదుర్గం, (జనస్వరం) : కళ్యాణదుర్గం నియోజకవర్గములో జనసేన నాయకులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్, కమిటీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి.సి.వరుణ్ మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పార్టీ బలోపేతం దిశగా కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చెయ్యడం జరిగింది. అదేవిధంగా మండల గ్రామా స్థాయి పరిధిలో ఉన్న ప్రభుత్వ వ్యతిరేక విధానాలును ఎండకట్టాలి అని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యక్రమాల కమిటీ ప్రధాన కార్యదర్శి భవాని రవి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జయరామి రెడ్డి, అంకె ఈశ్వరయ్య, అనంతపురం నగర అధ్యక్షులు పొదిలి బాబు రావు, ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, కార్యదర్శి సంజీవరాయుడు, సహాయక కార్యదర్శులు అవుకు విజయ్, ముప్పూరి కృష్ణ, రాప్తాడు ఇంచార్జ్ సాకే పవన్ కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి బాల్యం రాజేష్, కంబదూరు మండల అధ్యక్షులు చంద్రమౌళి, కుందుర్పి మండల అధ్యక్షులు జయకృష్ణ బ్రహ్మసముద్రం మండల అధ్యక్షులు ఆంజనేయులు, శింగనమల మండల అధ్యక్షులు తోట ఓబులేష్ నార్పల మండల అధ్యక్షులు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆముదాలవలసలో జనంకోసం జనసేన కార్యక్రమం



**ఆముదాలవలస ( జనస్వరం )** : ఆమదాలవలస నియోజకవర్గం పొందూరు మండలం నరసాపురం గ్రామంలో ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు గారి ఆధ్వర్యంలో జరిగింది. ఇంటి ఇంటికి వెళ్లి జనసేన పార్టీ సిద్దాంతాలు, షణ్ముఖ వ్యూహం, అధినేత కౌలు రైతులకి అండగా నిలబడే విధానం మరియు నియోజకవర్గంలో పార్టీ గెలిస్తే ప్రజల పక్షాన నిలబడి చేసే పనులు వివిధ అంశాలుతో కరపత్రం రూపంలో జనం కోసం జనసేన కార్యక్రమంతో వివరించారు. గ్రామంలో ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలు తెలుసుకొని ఆ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు.




## " ప్రజా బాట " కార్యక్రమాన్ని ప్రారంభించిన బొబ్బేపల్లి సురేష్ నాయుడు



**సర్వేపల్లి ( జనస్వరం ) :** సర్వేపల్లి నియోజకవర్గంలోని తోటపల్లిగూడూరు మండలంలో జనసేన ప్రజా బాట కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు. సురేష్ నాయుడు మాట్లాడుతూ తోటపల్లి గూడూరు మండలంలోని కొత్తకోడూరు బీచ్ నందు ఎంతోమంది మత్యకారులు చిన్నచిన్న షాపులు పెట్టుకొని బీచ్ పై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. అయితే వారికి కరెంటు లేకపోవడం ప్రధాన సమస్యగా భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని మేము ఒకటే కోరుతున్నాం. కొత్తకోడూరు బీచ్ పర్యాటక శాఖలో ఒక భాగం అయితే ఇప్పటివరకు ఈ బీచ్ ని అభివృద్ధి చేయాలని గాని, అదేవిధంగా బీచ్ కి సంబంధించి కొన్ని వసతులు కల్పించాలని ఆలోచన గాని లేకపోవడం చాలా సిగ్గుతో కూడినటువంటి విషయం. ఏదైతే రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రిగా ఉన్నటువంటి రోజా జంబలకడి జారి మిఠాయి పర్యాటక శాఖ ని గాలికి వదిలేసి ఎంతసేపు మాట్లాడుతుండడం సిగ్గుచేటు. దయచేసి కొత్తకోడూరు బీచ్ ని పర్యాటక శాఖలో ఒక భాగం కాబట్టే బీచ్ ని అభివృద్ధి చేయండి. బీచ్ లో వ్యాపారాలు చేసుకునే వారికి కనీస వసతులు కల్పించాలని జనసేన పార్టీ తరపున మేము డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ప్రేమ్, విజయ్, నిఖిల్, రాజేష్, రహీం, అక్బర్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కోల్పోయిన బాధితులను పరామర్శించిన గాదే వెంకటేశ్వరరావు



గుంటూరు ( జనస్వరం ) : రుద్రవరం గ్రామంలో అగ్ని ప్రమాదంలో ప్రమాదవశాత్తు దగ్ధమైన ఇళ్లను పరిశీలించి ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన బాధితులను పరామర్శించిన జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదే వెంకటేశ్వరరావు. రుద్రవరం గ్రామంలో ప్రమాదవశాత్తు అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో నాలుగు ఇల్లు పూర్తిగా మంటల్లో పూర్తిగా కాలిపోయినవి. ఈ ప్రమాదంలో నాలుగు పూరీలు పూర్తిగా కాలిపోయి ఇంట్లో ఉన్న సామాగ్రి మరియు నగదు మిర్చి అమ్మగా వచ్చిన నగదు, దాదాపు ఇంట్లో ఉన్న అన్ని బూడిదయ్యాయి. ఈ విషయాన్ని జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర గారికి తెలియజేయగా, వెంకటేశ్వర గారు ఈరోజు పొద్దున గ్రామాన్ని సందర్శించి ప్రమాదంలో ఇల్లు కోల్పోయారో ఆ కుటుంబాలతో మాట్లాడి వాళ్లకి జనసేన పార్టీ తరపున మేము అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది.. జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరావు గారి సూచనల మేరకు ముప్పాల మండల ఎమ్మార్వో గారిని కలిసి బాధితుల కుటుంబాలను ప్రభుత్వం వారు పూర్తిస్థాయిలో పరిశీలన చేసి వారికి పక్కా గృహాలు నిర్మించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం వారు అండగా నిలబడాలని జనసేన పార్టీ తరపున వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రుద్రవరం గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు సుబ్బారావు, జిల్లా సంయుక్త కార్యదర్శి శ్రీనివాసరావు, దమ్మాలపాడు ఎంపిటిసి సిరిగిరి రామారావు, మాదల అధ్యక్షులు తిరుమలశెట్టి గోపి, తిరుమల శెట్టి సాంబ, శూలం రాజ్యలక్ష్మి,కేదారి రమేష్,అంచుల ఆనేష్ , ఐలం ఆదినారాయణ, రాడ్లు శ్రీనివాసరావు, రుద్రజడ శివయ్య, సురంశెట్టి సతీష్ ,జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అండర్ పాసింగ్ బ్రిడ్జి కొరకు ఇచ్ఛాపురం జనసేన నాయకుల పోరాటం



**ఇచ్ఛాపురం ( జనస్వరం ) :** ఇచ్ఛాపురం నియోజకవర్గంలో వందల మందికి ప్రధాన సమస్యగా మారిన ఇచ్ఛాపురం మున్సిపాలిటీలో గల రైల్వే గేట్ నెం.329 అండర్ పాసింగ్ బ్రిడ్జి కొరకు శాంతియుత ధర్నా చేపట్టడానికి అనుమతి తీసుకుని ధర్నా చేయడానికి సిద్ధపడిన సమయంలో ఉదయం గం.7-30ని.లకు ఇచ్ఛాపురం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ దాసరి రాజు గారిని, మున్సిపాలిటీ ఇన్చార్జిలు రోకలి భాస్కరరావు, కలియా గౌడో గారిని నిర్బంధించడం జరిగింది. ఈ విషయం తెలిసి కొంతమంది జనసేన నాయకులు రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బైపల్లి ఈశ్వర రావు, జడ్పిటిసి అభ్యర్థి దొక్కరి ఈశ్వరరావు, మత్స్యకార వికాస విభాగ కార్యదర్శి నాగుల హరిబెహారా, వార్డ్ ఇంచార్జ్ లు సంతోష్ మహారణ, ఢిల్లీ బిసాయి, కుసుంపురం సర్పంచ్ అభ్యర్థి అంగ సురేష్, వీర మహిళలు శైలజ, దుర్గాసి నీలవేణి జనసేన సోషల్ మీడియా ప్రతినిధి రామకృష్ణ మరియు తదితర జనసేన నాయకులను నిర్బదించి స్టేషన్ లోపల పలాస DSP గారితో సమావేశం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించే దిశగా తీసుకు వెళ్తామని చెప్పడం జరిగింది. జనసేన నాయకులను నిర్బదించిన విషయం తెలుసుకుని ఇచ్ఛాపురం పోలీసు స్టేషన్ వద్దకు భారీగా జనసైనికులు చేరుకున్నారు. అనంతరం నాయకులు బయటకు వచ్చి తరువాత జనసేన శ్రేణులతో కలిసి ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ మాస్టర్ గారికి ఆ సమస్యను అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరించే విధంగా చేయాలని వినతిపత్రం మరల ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున నియోజకవర్గం మొత్తం జననాయకులు, వీరమహిళలు, జనసైనికులు పాల్గొన్నారు. ప్రజా సమస్యపై పోరాటం చేస్తున్న జనసేనపార్టీ ని ప్రజలు మద్దతు తెలుపుతూ అభినందించారు.

## మాడుగుల నియోజకవర్గంలో జనసేన ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**మాడుగుల ( జనస్వరం ) :** మాడుగుల నియోజకవర్గ హెడ్ క్వార్టర్ అయిన మాడుగులలో మాడుగుల నియోజకవర్గ జనసేన నాయకులు రాయపరెడ్డి కృష్ణ సహకారంతో మాడుగుల మండల జనసేన నాయకులు, జన సైనికులు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేనకు ఒక అవకాశం ఇద్దాం అనే నినాదంతో కూడిన కరపత్రాలను ప్రజలకు మాడుగుల సెంటర్లో గల వ్యాపారస్తులకు అందజేయడం జరిగింది. రాయిపురెడ్డి కృష్ణ మాట్లాడుతూ మాడుగుల నియోజకవర్గాన్ని గతంలో టిడిపి, కాంగ్రెస్ ప్రస్తుతం వైసిపి పరిపాలించిన నియోజకవర్గం ఎప్పటిలాగే ఉంది తప్ప ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మాడుగుల నియోజకవర్గంలో జనసేన జెండా ఎగరవేయడం ఖాయమని మాడుగుల నియోజకవర్గం అభివృద్ధి జనసేనతోనే సాధ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు

## అనంతలో టి.సి.వరుణ్ ఆధ్వర్యంలో జనసేన రక్షిత మంచినీరు

( మొదటి పేజీ తరువాయి ) ఇదే నేపథ్యంలో మండు వేసవిలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు.. ముఖ్యంగా అనంత అర్బన్ నియోజకవర్గం ప్రజలకు రక్షిత మంచినీరు ఇవ్వాలన్న సంకల్పంతో జనసేన రక్షిత మంచినీరు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సోమవారం స్థానిక కోర్టు రోడ్డు వరదాంజనేయ స్వామి దేవాలయంలో నీటి పంపిణీ చేసే వాహనాలకు ప్రత్యేక పూజలు జరిపించి టి.సి.వరుణ్ గారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత తరుణంలో మునిసిపల్ నీటిని తాగే పరిస్థితి దాదాపు కనుమరుగవుతోందన్నారు. ప్రతి కుటుంబ రక్షిత మంచినీటి కోసం డబ్బులు వ్యయం చేస్తోందని.. కొన్ని స్లమ్ ఏరియాలో కలుషితమైన నీటిని తాగుతున్నారని తమ దృష్టికి రావడంతో అనంత ప్రజలకు రక్షిత మంచినీరు అందించాలి.. పేద కుటుంబాలపై నీటి భారాన్ని నివారించాలి అన్న సంకల్పంతో జనసేన రక్షిత మంచినీటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. రెండు ట్రాక్టర్లు, ఏడు ఆటోలు మొత్తం తొమ్మిది వాహనాలతో అనంత అర్బన్ నియోజకవర్గ పరిధిలో రక్షిత మంచినీటి ఉచిత పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. హెల్ప్ లైన్ 9398854513 నంబర్ కు కాల్ చేసిన 30 నిమిషాల వ్యవధిలోనే వారి ఇంటి ముందుకు వాహనం వస్తుందన్నారు. ఈ అవకాశాన్ని అనంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టి.సి.వరుణ్ గారు కోరారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, రాష్ట్ర కార్యక్రమాల ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జయరాంరెడ్డి, అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిలు పత్తి చంద్రశేఖర్, కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు రాపా ధనంజయ్, సంజీవ రాయుడు, కిరణ్ కుమార్, సిద్దు, సంయుక్త కార్యదర్శి ముప్పూరి కృష్ణ, జయమ్మ, నగర ఉపాధ్యక్షులు సదానందం, జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శిలు హుస్సేన్, దరాజ్ బాషా, నగర కార్యదర్శులు విశ్వనాథ్, సంపత్, నగర సమస్త కార్యదర్శులు ఆకుల అశోక్, మంగళ కిష్ట, మరియు నాయకులు నజీమ్, హిద్ధా, నవీన్, నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్ పట్టణం మెగా అభిమానుల ఆధ్వర్యంలో "చలివేంద్రం" ఏర్పాటు




**గుంతకల్ ( జనస్వరం ) :** పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి మరియు జనసేననాని పవన్ కళ్యాణ్ గార్ల సేవా స్ఫూర్తితో గుంతకల్ పట్టణ చిరంజీవి యువత ఆధ్వర్యంలో, చిరంజీవి యువత రాష్ట్ర కార్యదర్శి శ్రీ గోపి, గుంతకల్ అధ్యక్షుడు శ్రీ పాండు కుమార్ గార్లఅధ్యక్షతన "మెగా చలివేంద్రం" స్థానిక చైతన్య థియేటర్ దగ్గర ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ గారు, బిజెపి నాయకురాలు వనగొంది విజయలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ మాట్లాడుతూ శ్రీ చిరంజీవి గారు కరోనా విపత్కర పరిస్థితిల్లో ఉచిత ఆక్సిజన్ బ్యాంక్ స్థాపించి ప్రజలకు చేసిన సేవలను, జనసేనాని శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆత్మహత్య చేసుకున్న 3000 మంది కౌలు రైతు కుటుంబాలకు అండగా ఉండాలని ప్రతి రైతు కుటుంబానికి 1లక్ష రూపాయల చొప్పున తన సొంత నిధులు 30 కోట్లు ఖర్చు పెడుతూ "కౌలు రైతు భరోసా" యాత్ర ద్వారా ప్రజలకు చేస్తున్న సేవలను స్ఫూర్తిగా తీసుకొని వేసవికాలం సందర్భంగా మెగా చలివేంద్రం ఏర్పాటు చేయడం గర్వంగా ఉందని, మనిషి మాధవుడుగా మారే ఏకైక మార్గం 'సేవ' చేయడమే అని, దేశం నాకేమిచ్చింది అని కాకుండాy దేశానికి నేనేమి ఇవ్వగలను అనే సామాజిక బాధ్యతతో మెలగాలని అలాగే రాబోయే రోజుల్లో కూడా అనేక సేవా కార్యక్రమాలు చేసుకుంటూ మెగా అభిమానులు అంటే సమాజసేవకులు అనే విధంగా ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుర్రం సూర్యనారాయణ, రాష్ట్ర సాయిధరమ్ తేజ్ అధ్యక్షుడు పవర్ శేఖర్, చిరంజీవి యువత ఉపాధ్యక్షుడు ఎస్. కృష్ణ సీనియర్ నాయకులు పూల ఎర్రి స్వామి, గాజుల రఘు, ఆటో రామకృష్ణ, సాయి ధరంతేజ్ పట్టణ అధ్యక్షుడు ఎంపీ పామయ్య, అల్లు అర్జున్ ఫ్యాన్స్ అధ్యక్షుడు అల్లు రవి, అల్లు మనోజ్ జనసైనికులు మంజునాథ్, అనిల్ కుమార్, కసాపురం వంశీ, అమర్, దోసెలుడికి మల్లికార్జున, ఆటో బాషా, ఆటో కృష్ణ, ముత్తు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దెందులూరు నియోజకవర్గంలో కొఠారు ఆదిశేషు నేతృత్వంలో జనసేనలో చేరికలు




**దెందులూరు ( జనస్వరం ) :** అంబేద్కర్ గారి 132వ జయంతి సందర్భంగా దెందులూరు నియోజకవర్గ జనసేన పార్టీ తరుపున దెందులూరు నియోజకవర్గ జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు గారి కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ గారి ఆశయ సాధన కేవలం జనసేన పార్టీ వల్లే, పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాల ద్వారానే సాధ్యమని భావించి పెదవేగి మండలంలోని పలువురు దళిత సామాజిక వర్గ ముఖ్యులు పశ్చిమ గోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి కలపాల ప్రేమ్ కుమార్ గారి ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. వారికి కొఠారు ఆదిశేషు గారు జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దెందులూరు నియోజకవర్గ జనసేన నాయకులు, జనసైనికులతో పాటుగా ముఖ్య అతిథులుగా మాజీ కేంద్ర పారిశ్రామిక మండలి సభ్యులు పులి శ్రీరాములు, కె.ఎస్.ఎస్ నాయకులు వాసా రాజు, వీరంరెడ్డి రమేష్, మాల మహా సేన జాతీయ అధ్యక్షులు అలగా రవికుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏరికిపాటి విజయ్ కుమార్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ నల్లమిల్లి శంకర్, సిటీ అధ్యక్షులు దిలీప్, యూత్ అధ్యక్షుడు బట్టు బద్రి, సిటీ కార్యదర్శి మిండ రవి కుమార్, బహుజనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి మత్తే బాబీ, రాష్ట్ర కార్యదర్శి నూకపెయ్యి కార్తీక్, గౌతమబుద్ధ ట్రస్టు ప్రచార చైర్మన్ ముంచెళ్ళ ఇసాక్, పలువురు బహుజన సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ వేడుకలలో జనసేన పార్టీ తరుపున జిల్లా కార్యదర్శి శ్రీమతి కస్తూరి తేజశ్వి, జిల్లా సంయుక్త కార్యదర్శి కలపాల ప్రేమ్ కుమార్, జనసేన నాయకులు మేడిచర్ల కృష్ణ, వరికూటి శివకృష్ణ, బొల్లా నాగేంద్ర, పరసా.వెంకట ధర్మతేజ, మేడిది రిత్వీ, తెళ్ళ.సతీష్, ఇప్పిలి.రవి, పూజారి వెంకటరత్నంనాయుడు, పూజారి సీతారామ్, ఏనుగు రామకృష్ణ, నిమ్మన రవికుమార్, రామ్ నాయుడు, సత్య తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన రెడ్డి అప్పలనాయుడు



**ఏలూరు ( జనస్వరం ) :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక 14 వ డివిజన్ సాయి నగర్,శివ నగర్,గణేష్ కాలనీలో ఆశ్రమం వైద్యుల సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు..ఈ మెగా వైద్య శిబిరంలో ఆశ్రమ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వినీత జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్ వైద్యులు డా.అచ్యుత రామస్వామి, కంటి వైద్య నిపుణులు డాక్టర్. నాగఆకిల, కంటి వైద్య నిపుణులు అనురాగ్, ప్రసూతి వైద్యులు డాక్టర్ విష్ణువర్ధని, వైష్ణవి రోగులను పరీక్షించి మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి, బలహీన వర్గాల ప్రజలకు ఆరోగ్యం పట్ల భద్రత కల్పించాలన్న ఉద్దేశంతో పార్టీ అధినేత సూచనల మేరకు ఏలూరు నియోజకవర్గంలో పలు ప్రాంతాలను తీసుకొని, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి ప్రసాద్, నగర అధ్యక్షుడు నగి రెడ్డి కాశీ నరేష్, అధికార ప్రతినిధి అల్లు సాయి చరణ్, కోశాధికారి పైడి లక్ష్మణరావు, కార్యదర్శి కందుకూరి ఈశ్వరరావు, నాయకులు బోండా రాము నాయుడు, రెడ్డి గౌరీ శంకర్, కర్ర తవిటి రాజు, తదితరులు పాల్గొన్నారు..

## కలువాయి మండలంలో జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం



**వెంకటగిరి ( జనస్వరం ) :** అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి మహానుభావులు మార్గంలో నడిచే నాయకుడు పవన్ కళ్యాణ్ గారు, ఏప్రిల్ 14వ తేదీన అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని కలువాయి బస్టాండ్ లో చలివేంద్రం ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. రాజ్యాధికారాన్ని అన్ని వర్గాల వారికి అందించాలనేదే ఆయన తపన, ఎంతో విలాసవంతమైన జీవితాన్ని వదులుకొని సమాజ సేవ కోసం పరితపిస్తున్న పవన్ కళ్యాణ్ గారిని 2024 లో సీఎం చేసుకునే విధంగా ప్రతి జన సైనికుడు తోడ్పడాలని మండలంలోని ప్రతి గ్రామానికి పార్టీ యొక్క సిద్ధాంతాలను పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను, భావజాలాలను తీసుకెళ్లే విధంగ జన సైనికులు కృషి చేయాలని చర్చించారు. సమస్యలపై జనసైనికులు గళం ఎత్తాలని కోరారు, రానున్న రోజుల్లో జన సైనికులు అందరూ సమిష్టిగా నిలబడి జనసేనని పవన్ కళ్యాణ్ గారి నిర్ణయం ఏదైనా కూడా వారిని గెలిపించేందుకు అందరూ సహాయ సహకారాలు అందించాలని జనసేన నాయకులు తెలియజేశారు. ఈ ఆత్మీయ సమావేశానికి కలువాయి మండల జనసైనికులు, ముఖ్య అతిథిగా అనంతసాగర్ మండలాధ్యక్షుడు షేక్ మహబూబ్ మస్తాన్, వీర మహిళ ప్రవళిక, శ్రీహరి, వెంకటపతి, రామ కిషోర్, నరేష్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చేసిన సేవలు అజరామమైనవి : వాసగిరి మణికంఠ



గుంతకల్ ( జనస్వరం ) : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సేవా సమితి గుంతకల్ పట్టణం, బెంచికొట్టాల వారి ఆధ్వర్యంలో జరుగుతున్న మెగా రక్తదాన శిబిరం మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ. ఈ కార్యక్రమంలో భాగంగా మొదట వాసగిరి మణికంఠ, జనసేన నాయకులు, జనసైనికులు అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి తర్వాత మెగా రక్తదాన శిబిరంలో తానే స్వయంగా రక్తదానం చేసి తర్వాత అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ గారు తన అద్భుతమైన ప్రతిభతో భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి, భారతదేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లడానికి కారణమైన మహనీయుడు, అనగారిన వర్గాల అభివృద్ధికి, అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అజరామరమైనవి. ఆయన స్ఫూర్తిని, చూపిన మార్గాన్ని భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్క పౌరుడు కొనసాగించాలని, ఆయన రాజ్యాంగం ద్వారా అందించిన విలువలను కాపాడుకుంటే ప్రజాస్వామ్యం నిలబడుతుంది. అలా కాకుండా పదవులు ఉన్నాయనే అహంకారంతో రాజకీయ నాయకులు వ్యవస్థలను నిర్వీర్యం చేస్తే భావితరాలకు అన్యాయం చేసిన వాళ్లమవుతాం. స్వాతంత్రం కోసం మన పెద్దలు ఎన్నో త్యాగాలు చేశారు. వారి పోరాటాల స్ఫూర్తిని భావితరాల్లో నింపాలి అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుంతకల్ పట్టణ, మండల అధ్యక్షులు బండి శేఖర్, కురుబ పురుషోత్తం అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు పవర్ శేఖర్, ఎస్.కృష్ణ గుంతకల్ చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్ సాయిధరమ్ తేజ్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ పామయ్య, నిస్వార్థ జనసైనికులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## అంబేద్కర్ చేసిన సేవలు అజరామమైనవి : వాసగిరి మణికంఠ

**గుంతకల్ ( జనస్వరం ) :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సేవా సమితి గుంతకల్ పట్టణం, బెంచికొట్టాల వారి ఆధ్వర్యంలో జరుగుతున్న మెగా రక్తదాన శిబిరం మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ. ఈ కార్యక్రమంలో భాగంగా మొదట వాసగిరి మణికంఠ, జనసేన నాయకులు, జనసైనికులు అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి తర్వాత మెగా రక్తదాన శిబిరంలో తానే స్వయంగా రక్తదానం చేసి తర్వాత అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ గారు తన అద్భుతమైన ప్రతిభతో భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి, భారతదేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లడానికి కారణమైన మహనీయుడు, అనగారిన వర్గాల అభివృద్ధికి, అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అజరామరమైనవి. ఆయన స్ఫూర్తిని, చూపిన మార్గాన్ని భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్క పౌరుడు కొనసాగించాలని, ఆయన రాజ్యాంగం ద్వారా అందించిన విలువలను కాపాడుకుంటే ప్రజాస్వామ్యం నిలబడుతుంది. అలా కాకుండా పదవులు ఉన్నాయనే అహంకారంతో రాజకీయ నాయకులు వ్యవస్థలను నిర్వీర్యం చేస్తే భావితరాలకు అన్యాయం చేసిన వాళ్లమవుతాం. స్వాతంత్రం కోసం మన పెద్దలు ఎన్నో త్యాగాలు చేశారు. వారి పోరాటాల స్ఫూర్తిని భావితరాల్లో నింపాలి అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుంతకల్ పట్టణ, మండల అధ్యక్షులు బండి శేఖర్, కురుబ పురుషోత్తం అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు పవర్ శేఖర్, ఎస్.కృష్ణ గుంతకల్ చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్ సాయిధరమ్ తేజ్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ పామయ్య, ఆటో రామకృష్ణ, రమేష్ రాజ్, మంజునాథ్, అమర్నాథ్, కొనకొండ్ల శివ, రమేష్ రాజ్, సూర్యనారాయణ, అల్లు రవి, అనిల్ కుమార్, ఆటో బాషా,ఆటో కృష్ణ, శివ అంబేద్కర్ యువజన సేవా సమితి సభ్యులు, దానరాజ్, ఆంధ్రూస్, రాజశేఖర్, శంకర్, బి కే శివయ్య, వీరేష్, రవికుమార్, వీరేంద్ర, వీరేష్, పెద్ద బుజ్జి, చిన్న బుజ్జి, జనసేన పార్టీ నాయకులు, నిస్వార్థ జనసైనికులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.



## జనసేన మద్దతుదారులను వెలివేయాలని వైసీపీ నాయకులు చెప్పటం దారుణం



**నెల్లూరు ( జనస్వరం ) :** జనసేన మద్దతు దారులను వెలివేయాలని వై సీ పీ నాయకులు చెప్పటం దారుణం అంటూ జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ ఘటన ను తీవ్రంగా ఖండించారు. కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న ఒక మూర్ఖుడు.. ఇందుకూరు పేట తంగిరాల వారి కండ్రిగ లో చిన్న వివాదానికి సంబంధించి ఒక వర్గం జనసేన కు మద్దతు దారులని వారిని వెలివేయల్సిందిగా చెప్పటం దారుణమన్నారు. వైసీపీ నాయకుల స్టిక్కర్ల తిరుగుడే చివరి మజిలీ. ప్రపంచం ఎటు వైపు వెళ్తుందా అనిపిస్తుంది ఇలాంటి వారిని చూస్తుంటే నియోజవర్గంలో ఎన్నో సమస్యలు పెట్టుకుని, వాటిని పరిష్కరించకుండా, గ్రావెల్, ఇసుక అక్రమంగా తవ్వుకుంటూ అక్రమార్జన చేస్తున్న వీరికి ప్రజలు సరైన సమాధానం చెప్తారు. స్థానిక జనసేన నాయకులు గుడి హరి రెడ్డి మరియు ఇతర నాయకులు వారికి అండగా నిలిచారు. పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకు వచ్చి బాధితులకు అండగా ఉంటామని తెలిపారు.

## విద్యుత్ వినియోగదారులపై పెంచిన ట్రూ అప్ చార్జీలను వెంటనే తగ్గించాలి




**రాజంపేట ( జనస్వరం )** : కరెంటు చార్జీలు పెంచుతూ, అసలే వేసవి కాలంలో విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటుంది అటువంటి సమయంలో విద్యుత్ చార్జీలను పెంచడం వలన వైసీపీ ప్రభుత్వం ప్రజల పైన మోయలేని పెనుబారం మోపుతున్నారని జనసేన పార్టీ రాజంపేట నియోజకవర్గం నాయకులు అతికారి దినేష్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం తన కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ గారు తన పాదయాత్ర సమయంలో కరెంటు చార్జీలు బాదుడే బాదుడు అని నాటకాలు ఆడి తాము అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచబోమని ప్రతి ఊరు తిరిగి చెప్పిన జగన్ మాట తప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే కరెంటు చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం ఇప్పుడు 6వ సారీ మళ్ళీ విద్యుత్ చార్జీలు పెంచడం దుర్మార్గమైన చర్య అన్నారు. సంక్షేమ పథకాలు ఇస్తున్నామని ఒక రూపాయి ప్రజలకు ఇచ్చి పది రూపాయలు ప్రజల పైన పన్నుల భారం వేస్తున్నారని మండిపడ్డారు. జగన్ తీరు వలన నిత్యవసరలన్నీ పెరిగిపోయాయి సామాన్య ప్రజలు బ్రతుకు భారంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు ఉపసంహరించుకోకపోతే రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ కనుమరుగయ్యేలా ప్రజలు తీర్పిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్టును నియమించాలని జనసేన నాయకుల వినతి



**సిద్ధవటం ( జనస్వరం )** : మండల కేంద్రమైన సిద్ధవటం లో ఉన్న 30 పడకల ఆసుపత్రికి గత కొంతకాలంగా గైనకాలజిస్ట్ లేకపోవడం వల్ల మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే గైనకాలజిస్టును నియమించేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని పోవాలని జనసేన నాయకులు కొట్టే రాజేష్, పసుపులేటి కళ్యాణ్, ఆవుల రాజాలు శనివారం వైద్యాధికారి మధు శేఖర్ దృష్టికి తీసుకుని వెళ్లారు. అలాగే రాత్రిపూట డాక్టర్లు లేకపోవడంతో అత్యవసర చికిత్స అందక ఇటీవల కాలంలో మరణాలు సంభవించిన సంఘటనలు జరుగుతున్నాయని ఇకనైనా రాత్రిపూట డాక్టర్ విధులు నిర్వహించేలా తగు చర్యలు తీసుకోవాలని ఆయన దృష్టికి తీసుకొని పోయారు. నూతనంగా ఏర్పాటు చేసిన 30 పడకల ఆసుపత్రి భవనంలో పేషెంట్లకు మెరుగైన వైద్యం కోసం 30 పడకల ఆసుపత్రికి కావాల్సిన పరికరాలను ఏర్పాటు చెయ్యాలని వారు వైద్యాధికారి దృష్టికి తీసుకొని పోయారు వీటన్నిటిపై ఆయన సానుకూలంగా స్పందించారు.

## రాయచోటిలోని జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**రాయచోటి ( జనస్వరం )** : అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణ పరిధిలోని ANB ఫంక్షన్ హాల్లో రాయచోటి జనసేన పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ హుస్సేన్ బాషా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందులో ఆర్గనైజింగ్ సభ్యులు,షేక్ రియాజ్, పఠాన్,షబ్బీర్ అలీ నిర్వహించారు. జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ మాట్లాడుతూ రంజాన్ మాసం పురస్కరించుకుని పార్టీ తరపున ఇఫ్తార్ విందు చేపట్టిన సందర్భంగా అభినందిస్తూముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా, రాయచోటి, రాజంపేట నియోజకవర్గాల మరియు వివిధ మండలాల జనసేన పార్టీ నాయకులు, ముస్లిం మైనార్టీలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.



## చీమలపాడు బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి : జనసేన నాయకులు



**ఖమ్మం ( జనస్వరం )** : నగరంలో గల ప్రెస్ క్లబ్ నందు జనసేన పార్టీ నిర్వహించిన మీడియా సమావేశంలో జనసేన ఖమ్మం అసెంబ్లీ కోఆర్డినేటర్ రామకృష్ణ మిరియాల మాట్లాడుతూ చీమలపాడులో జరిగిన సంఘటన తీవ్ర విషాదకరం,ఈ ఘటన పై ఖమ్మం జిల్లా జనసేన పార్టీ తరుపున సంతాపం వ్యక్తం చేస్తున్నాము.ఈ ఘటన జరిగి ఇన్ని రోజులు అవుతున్న కారకులు ఎవరు అనేది ఎందుకు తేల్చలేదు? అసలు వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు?నిందితులను పట్టుకోవడంలో ఎందుకు ఇంత జాప్యం జరుగుతుంది అని ప్రశ్నించారు.ఈ ఘటన పై FIR నమోదు చేసారా,ఒక వేళా FIR నమోదు చేసినా ఎందుకు కేసు వివరాలు బయటకు చెప్పడం లేదు ?అంత గోప్యంగా ఉంచాల్సిన పరిస్థితి ఏముంది? ప్రభుత్వంలో వున్న బి ఆర్ ఎస్ పెద్దలే ఇందులో కుట్ర దాగివుంది అని చెప్తున్నారు అలాంటప్పుడు ప్రభుత్వం ఎందుకు దర్యాప్తు చేయడంలేదు.Mp/MLA స్థాయి వ్యక్తులు వచ్చే సభలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లుతో పాటు సభ ప్రాంగణంలో.. ఫైర్ ఇంజన్, అంబులెన్స్ ఎందుకు ఏర్పాటు చేయలేదు ?ఇది భద్రతా లోపం కాదా అని ప్రశ్నించారు. అసలు ఈ ఘటనపై ముందుగా Mp/mla పై కేసు నమోదు చేసి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు.ఇంతటి ఘటనకు కారణంఐనా సభకు అసలు పర్మిషన్ వుందా,ఉంటె పర్మిషన్ కోసం ఇచ్చిన దరఖాస్తులో వున్న వ్యక్తుల పై ఎందుకు కేసు నమోదు చేయలేదు. అలాగే భాదిత కుటుంబాలకు 50లక్షలరూపాయలు ఎక్స్గ్రేషియా మరియు ప్రభుత్వ ఉద్యోగం,మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని ఈ ప్రభుత్వాన్ని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. ఈ పరిహారాన్ని వెంటనే బాధితులకు అందజేయాలని కోరుతున్నాం లేని పక్షంలో భాదిత కుటుంబాలతో ప్రభుత్వంపై జనసేన పార్టీ తరుపున పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నాం.అదే విధంగా జగన్మోహన్ మిరియాల మాట్లాడుతూ బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉండి పోరాడతాం అని తెలిపారు.అదే విధంగా అశ్వారావుపేట కో ఆర్డినేటర్ డేగల రామచంద్రరావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు జరిగేటప్పుడు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు మిరియాల జగన్ మోహన్, డేగల రామ చంద్ర రావు, మేడబోయిన కార్తీక్, యాసంనేని అజయ్ కృష్ణ, కట్టా రామకృష్ణ, పుల్లారావు, తాళ్లూరిడేవిడ్, ఖమ్మం నగర నాయకులు విజయకుమారి, దేవేందర్, స్రవంత్, శ్రీకాంత్, హరి, రాకేష్, వరప్రసాద్, నాగుల్ మీరా, సతీష్, నరసింహారావు, ఆథిక్, బాలకృష్ణ, నవీన్, నాగరాజు, మనోజ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికులు, చిందేపల్లి గ్రామస్థులకు తిరుపతి కోర్టులో బైలు మంజూరు




**శ్రీకాళహస్తి ( జనస్వరం )** : చిందేపల్లి గ్రామం రోడ్డు సమస్య కోసం పోరాటం చేసిన నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా గారి పైన, జనసైనికులు, గ్రామస్థులపైన అ... జరిగింది. ఇందులో 6 మందిని 29 మార్చ్ నాడు రిమాండ్ పంపడం జరిగింది. రిమాండ్ లో ఉన్న 6 మందికి తిరుపతి జిల్లా కోర్ట్ నందు బైలు మంజూరు అయ్యింది. ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా గారికి హైకోర్ట్ నందు ఈ కేసులో ఊరట లభించింది. మరో 13 మంది (వినుత గారి భర్త కోటా చంద్రబాబు, తల్లిదండ్రులు, జనసైనికులు, గ్రామస్థులకి) కి అక్రమ కేసు నుండి ఉపశమనం కొరకు న్యాయపోరాటం కొనసాగుతుంది. రిమాండ్ నుండి విడుదల అయిన జనసైనికులకు నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా గారు, జనసైనికులు మంగళ హారతులతో ,పూలమాల వేసి బయటకి తీసుకుని రావడం జరిగింది.జనసేన పార్టీ తరపున, గ్రామ ప్రజల తరపున పోరాడి ఇబ్బందులు పడ్డ వారిని శాలువాతో సన్మానించడం జరిగింది. రిమాండ్ లో ఉన్న వారి బైలు కోసం ...షి చేసిన లాయర్ శ్రీమతి కంచి శ్యామల గారిని గౌరవిస్తూ, సత్కరించడం జరిగింది. చిందేపల్లి ఘటనలో పూర్తి స్థాయిలో అండగా ఉండి ధైర్యం నింపిన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి, PAC చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్, అన్ని విధాలుగా అండగా నిలబడ్డ జిల్లా అధ్యక్షులు Dr. పసుపులేటి హరి ప్రసాద్, జనసేన లీగల్ విభాగానికి ప్రత్యేక ధన్యవాదములు తెలియేస్తున్నాం. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా వినుత కోటా గారు జనసైనికులతో కలిసి వెళ్లి శ్రీకాళహస్తి పట్టణంలో బస్టాండ్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా డొక్కా సీతమ్మ ఆహార నిధి ద్వారా అన్నదానం

**మాడుగుల ( జనస్వరం )** : నియోజకవర్గంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా మాడుగుల నియోజకవర్గ జనసేన నాయకులు రాయపురెడ్డి కృష్ణ గారి ఆధ్వర్యంలో మాడుగుల లో అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలని వేసి నివాళులర్పించారు. అనంతరం J D పేట లో జై భీమ్ యువ సేన ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని రాయపరెడ్డి కృష్ణ గారిని ముఖ్య అతిథిగా ఆహ్వానించి సాలువాతో సత్కరించారు. రాయపు రెడ్డి కృష్ణ గారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు బహుజనుల కోసం అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం ఎంతో ఉపయోగపడుతుందని, మనందరం ఇంత స్వేచ్ఛగా జీవించగలుగుతున్నాం అంటే కేవలం అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం వలనేనని అన్నారు. అంతటి మహానుభావుడు మనదేశంలో పుట్టడం మనం చేసుకున్న అదృష్టమని కృష్ణ గారు అన్నారు . అక్కడ నుంచి రాయపరెడ్డి కృష్ణ గారు మాడుగులలో ఏర్పాటు చేసిన డొక్క సీతమ్మ ఆహార నిధి ద్వారా సుమారు 500 మందికి అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.





# పాత పెన్షన్లు రద్దు చేస్తున్నారంటే ఇది సంక్షేమ ప్రభుత్వమా లేక కోతల ప్రభుత్వమా ?



**విజయవాడ ( జనస్వరం )** : జనసేన పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ గారి ఆధ్వర్యంలో ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వం కార్యక్రమం 48వ డివిజన్ అధ్యక్షులు కొరగంజి వెంకటరమణ ఆధ్వర్యంలో చిట్టినగర్ ఉప్పలపాటి రామచంద్ర రాజు వీధి వద్ద నుండి ప్రారంభించి చిట్టినగర్ పరిసర ప్రాంతాల్లో పర్యటించడం జరిగింది. మీడియా పాయింట్ వద్ద పోతిన మహేష్ గారు మాట్లాడుతూ ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్తుంటే ప్రజలందరూ కూడా తమ సమస్యలను అనేకం చెప్పుకుంటున్నారని ముఖ్యంగా చాలామందికి పెన్షన్లు ఇవ్వక పోవడమే కాకుండా పాత పెన్షన్లు రద్దు చేస్తున్నారు అంటే ఇది సంక్షేమ ప్రభుత్వమా లేక సంక్షేమ పథకాల కోతల ప్రభుత్వమా అర్థం అర్థం చేసుకోవచ్చని ఈ రాష్ట్రంలో అమరావతి తో పాటు రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి జాడే లేదని, సిఎం జగన్ గారి పాలనలో అన్యాయం , అరాచకాలు అవినీతి జరుగుతుందని ముఖ్యంగా స్థానిక ప్రజలు అందరూ కూడా ఆడపిల్లలును చిన్న పిల్లల్ని బయటకు పంపించే పరిస్థితి లేదని ఎక్కడ చూసినా యువకులు గంజాయి మత్తులో ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నరని, ఇళ్ళ ముందు మా పిల్లలు ఆడుకునే పరిస్థితి లేదని, రాజధాని నడి బొడ్డు ప్రజలు ఈ విదంగా చెప్తున్నారు అంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చునని , ఈ రాష్ట్రంలో గంజాయి, మత్తు బిళ్ళల అమ్మకాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి అని, గంజాయి అమ్మకాలు ఎక్కడ కూడా నిరోధించలేకపోతుందని, మహిళలు ఆందోళన పెద్ద వ్యక్తం చేస్తున్నారని , దీనిపై పోలీస్ కమిషనర్ గారు గంజాయి అమ్మకాల పై దృష్టి సారించి గంజాయి అమ్మకాలను పూర్తిగా నిరోధించాలని గంజాయి సేవించి ప్రజలను ఇబ్బంది పెడుతున్న గంజాయి గ్యాంగులపై ఉక్కు పాదం మోపాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని అదేవిధంగా రాష్ట్రంలో అభివృద్ధి జాడ లేదని అదేవిధంగా అమరావతి అభివృద్ధిని జగన్మోహన్ రెడ్డి గారు చంపేశారని, ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏదంటే చెప్పలేని పరిస్థితి అని, జగన్మోహన్ రెడ్డి గారు కేవలం అమరావతిపై అక్కసుతోనే ఈరోజు ఆంధ్రప్రదేశ్ కు రాజధాని లేకుండా చేశారని అదే అమరావతిని అభివృద్ధి చేసినట్లయితే ఈ రాష్ట్రానికి అప్పులు ఉండేవి కావాని, అభివృద్ధి జరిగేదని పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చేవాని, తద్వారా ఈరాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఉపాధి లభించేవని, ఈ రాష్ట్రంలో యువత గంజాయి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చక్కగా ఉద్యోగాలు చేసుకునేవారు అని ఈ పాపం జగన్మోహన్ రెడ్డి, వైసిపి ప్రభుత్వానిది కాదా అని దీనికి జగన్ మోహన్ రెడ్డి గారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నానని ఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి గారు తన తప్పును తెలుసుకుని అమరావతిని రాజధానిగా ప్రకటించాలని అక్కడ అభివృద్ధికి నిధులు కేటాయించాలని నిధులు కేటాయించడంతోపాటుగా అభివృద్ధి పనులకు చర్యలు చేపట్టకపోతే ఈ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి గారు చరిత్ర హీనులుగా నిలిచిపోక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామన్నారు.

డివిజన్ అధ్యక్షులు కొరగంజి వెంకటరమణ మాట్లాడుతూ డివిజన్లో సమస్యల తీష్ట వేశాయని ప్రతి సమస్యలపై జనసేన పార్టీ నిరంతరం పోరాడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని పెన్షన్లు రేషన్ కార్డులు కొత్త నిబంధనలు పెట్టి రద్దు చేస్తున్నారని , తీడ్కో జిల్లా కోసం డబ్బులు చెల్లించామని నేటి వరకు ఇల్లు మంజూరు చేయలేదని స్థానిక కార్పొరేటర్ ఎవరో మాకు తెలియడం లేదని , స్థానిక ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ వైఎస్ఆర్సిపి కార్పొరేటర్లు ఆలీబాబా 40 దొంగలు తయారయ్యారని, పశ్చిమంలో ప్రత్యామ్నాయ పార్టీ జనసేన పార్టీ అని పవన్ కళ్యాణ్ గారి ఆశీస్సులతో పోతిన మహేష్ గారు మాత్రమే ప్రజల తరఫున పోరాడుతున్నారని వారే పశ్చిమానికి ప్రత్యామ్నాయమని, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన నాలుగు సంవత్సరాల నుంచి నిరంతరం ప్రజల కోసం పోరాడుతూనే ఉన్నారని, గత ఎన్నికల్లో పొరపాటు చేశామని రాబోయే ఎన్నికల్లో తప్పక పోతిన వెంకట మహేష్ ను జనసేన పార్టీ గాజు గ్లాస్ సింబల్ పై గెలిపిస్తామని ప్రజలే స్వచ్ఛందంగా చెబుతున్నారని, మీరెన్ని నాటకాలు అడినా డ్రామాలాడిన వె ల్లంపల్లి శ్రీనివాస్ గారి పని అయిపోయిందని సీఎం జగన్ గారే స్వయంగా రంగంలో దిగిన మీ ఓటమి తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు వేవిన నాగరాజు, తమ్మిన రఘు, అక్షయ్ డివిజన్ అధ్యక్షులు ఆకుల రవిశంకర్, రెడ్డిపల్లి గంగాధర్ ,కొరగంజి వెంకటరమణ, ,బొమ్ము రాంబాబు , కోరాకుల సురేష్ ,సిగానంశెట్టి రాము, మల్లెపు విజయలక్ష్మి , తిరుపతి అనూష, తమ్మిన లీలా కరుణాకర్, ఏలూరు సాయి శరత్, జెల్లీ రమేష్, కమల సోమనాదం,వెన్న శివశంకర్ , పాల రజిని, బోట్టా సాయి, తదితరులు పాల్గొన్నారు .

# రాష్ట్రాభివృద్ధి పవన్ కళ్యాణ్ తోనే సాధ్యం : కిరణ్ రాయల్




**తిరుపతి, (జనస్వరం)** : రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ప్రజా సమస్యలపై పోరాడుతున్న జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని తిరుపతి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ చార్జి కిరణ్ రాయల్ అన్నారు. శుక్రవారం ఆయన ప్రెస్ క్లబ్ లో జనసేన పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి, నేతలు బాబ్జి, ముక్కు సత్యవంతుడు, హేమ కుమార్, సుమన్ బాబు, రాజేష్ ఆచారి, రమేష్ నాయుడు, కిషోర్, హేమంత్, వినోద్ రాయల్, తదితరులతో కలసి మీడియాతో మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపేదిశగా కృషి చేస్తూ, నేడు రాష్ట్ర పాలక పార్టీ (వైసిపి) కుట్రను భగ్నం చేసి వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను తమ పవన్ కళ్యాణ్ పోరాటం వలన కాపాడుకున్నామని తెలిపారు. ఈ ప్లాంట్ ను కాపాడుకునేందుకు ఢిల్లీ అధిష్టానంతో చర్చలు జరిపి విజయం సాధించారని జనసేనానిని ప్రశంసించారు. విశాఖ స్టీల్ ప్లాంటును అమ్మాలనుకునే సీఎం జగన్ రాజకీయ కుతంత్రాలను విమర్శిస్తూ జనసేన నాయకులు ఎండగట్టారు. ఇప్పటికైనా జగన్ రెడ్డి పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రజలను నమ్మించి మోసం చేసే కుట్రలకు స్వస్తి పలికి పాలన చేయాలని హితవు పలికారు. కేంద్రాన్ని ఎదిరించే సత్తా లేని జగన్ కనీసం సామరస్యంగా అయినా చర్చలు జరిపి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. విభజన హామీలు కొండెక్కాయని, ప్రత్యేక హోదా తేలేని జగన్ రెడ్డి పాలనకు అనర్హుడని వ్యాఖ్యానించారు.

# భగవాన్దాస్ పేటలో జనంకోసం జనసేన కార్యక్రమం




**ఆముదాలవలస ( జనస్వరం )** : నియోజకవర్గం పొందూరు మండలం నందివాడ పంచాయతీ భగవాన్ దాస్ పేట గ్రామంలో ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు గారి ఆధ్వర్యంలో జరిగింది. ఇంటి ఇంటికి వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతాలు, షణ్ముఖ వ్యూహం, అధినేత కౌలు రైతులకి అండగా నిలబడే విధానం మరియు నియోజకవర్గంలో పార్టీ గెలిస్తే ప్రజల పక్షాన నిలబడి చేసే పనులు వివిధ అంశాలుతో కరపత్రం రూపంలో జనం కోసం జనసేన కార్యక్రమంతో వివరించారు. గ్రామంలో ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలు తెలుసుకొని ఆ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. ముఖ్యంగా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న వాటర్ సమస్య, మరియు కాలువలు, రోడ్డు మరమ్మత్తులు అధికారంలోకి రాగానే తక్షణమే బాగు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఆయనతో పాటుగా నియోజకవర్గం నాయకులు పైడి మురళి మోహన్ , మండల నాయకులు యలకల రమణ, బాడితిమీని సింహాద్రి, రమేష్, పొన్నాడ బాలు, వసంత్ కుమార్, గణేష్, గోవింద, శ్రీ రామ్, దువ్వాడ దుర్గా సాగర్, కొలుసు కృష్ణ, B. రమణ, B అసిరయ్య మరియు పెద్ద ఎత్తున ఆ గ్రామ జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి నియోజకవర్గంలో జనం కోసం జనసేన కార్యక్రమం



సర్వేపల్లి ( జనస్వరం ) : సర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచలం మండలం తిరుమలమ్మపాలెం పంచాయతీలోని గిరిజన కాలనీ నందు 4వ రోజైన శనివారం జనం కోసం జనసేన కార్యక్రమాన్ని కొనసాగించిన సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు బొబ్బేపల్లి సురేష్ నాయుడు. ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో అట్టడుగున ఉన్నటువంటి గిరిజనులలో చాలా కుటుంబాలకు ఇప్పటికే రేషన్ కార్డు లేవు. ఆధార్ కార్డు, ఓటర్ కార్డులు లేని కుటుంబాలు ఉన్నాయి. సొంత ఇల్లు లేని కుటుంబాలు ఉన్నాయి. కనీసం పిల్లలకి వేసుకునే దానికి బట్టలు లేని గిరిజనులు ఉన్నారు. ఆర్థికంగా వెనకబడిన కులాలలో అట్టడుగునున్నటువంటి గిరిజనులను ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా పూర్తిస్థాయిలో వారిని ఆదుకోలేదు. గిరిజన సంక్షేమానికి వచ్చే నిధులు వారికి పూర్తిస్థాయిలో వినియోగించడం లేదు. సర్వేపల్లి నియోజకవర్గంలో కనీసం వంద నుంచి 150 గిరిజన కుటుంబాలకు రేషన్ కార్డులు లేకపోతే ప్రతి కుటుంబానికి 10 కేజీలు లెక్కన బియ్యం అందించిన పార్టీ జనసేన పార్టీ. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ సర్వేపల్లి నియోజకవర్గం లో ఉన్నటువంటి గిరిజనులందరి పక్షాన నిలబడి పోరాడుతుంది. అదేవిధంగా వాళ్లందరికీ సొంత ఇల్లు, రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు ప్రభుత్వం నుంచి అందే వరకు పోరాడుతుంది. జనసేన పార్టీ 2024లో రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయం. సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రతి గిరిజన కుటుంబానికి న్యాయం చేస్తుందని చెప్పి ఈరోజు జనం కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా వీళ్ళందరికీ కూడా మాటిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి, వెంకటేశ్వర్లు, ఎలీషా, బాలయ్య, ఆదిమూర్తి, శ్యాంసుందర్, కోటి, విజయ్, ఉదయ్, శ్రీనివాసులు, నూతన్, వెంకటేష్, పినిశెట్టి మల్లికార్జున్, రహీం తదితరులు పాల్గొన్నారు.

